# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 356 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, బుధవారం.30.04.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి







## నిజాయితీని చాటుకున్న బస్సు కండక్టర్!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 29**

ఆర్టీసీ బస్సులో ప్రయాణి కుడు పోగొట్టుకున్న రూ. 13 లక్షల విలువైన బ్యాగును తిరిగి అప్పగించి కండక్టర్ నిజాయితీని చాటుకున్నారు. ఈ నెల 26న హైదరాబాద్ – అచ్చం పేట రూట్ చెందిన ఆర్టీసీ బస్సులో కందుకూర్ లో బస్సు ఎక్కిన ప్రయాణి కుడు రూ.13 లక్షల విలువ చేసే బంగారం, వెండి ఆభరణాలతో పాటూ కొంత నగదు ఉన్న బ్యాగును సీబీఎస్ లో మరిచి దిగిపోయాడు. బ్యాగు అచ్చంపేట డిపోకు చెందిన కండక్టర్ వెంకటేశ్వర్లుకు దొరకడంతో ఈ విషయాన్ని అచ్చంపేట డీఎం మురళీ దుర్గా ప్రసాద్ కు ఫోన్ లో సమాచారం అందించారు. ఈమేరకు బ్యాగ్ ను ఎంజీబీఎస్ లోని స్టేషన్ మేనేజర్ ఆఫీస్లో అప్పగించాలని డీఎం సూచించారు. ఇంతలోనే అనిల్ కుమార్ అనే ప్రయాణికుడు డీఎంకి ఫోన్ చేసి బస్సులో బ్యాగు ను మరచిపోయినట్లు చెప్పారు. టీజీఎస్ఆర్టీసీ అధికారులు వివరాలను పరిశీలించి.. బ్యాగును ప్రయాణికుడు అనిల్ కుమార్ కు అందజేశారు. కండక్టర్ వెంకటేశ్వర్లు ను ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ఇవాళ బస్ భవన్ లో సన్మానించి అభినందించారు.

## నీటిరంగ నిపుణులు విద్యాసాగర్ రావుకు హరీశ్‌రావు ఘన నివాళులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 29**

హరీష్ రావుహైదరాబాద్ తెలంగాణ సాగునీనీటి రంగ నిపుణులు, 'నీళ్ల నిజాలు'తో తెలంగాణను జాగృతం చేసిన మహనీయులు, సమైక్య పాలకుల జల దోపిడీని చివరి శ్వాస వరకు అడ్డుకున్న ఆర్. విద్యాసాగర్ రావు వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఘన నివాళులర్పించారు. సాగునీటి రంగ నిపుణులు, నీళ్ల గురించిన నిజాలను మనకు తెలియజెప్పిన నీటి పారుదల నిపుణులు, జీవితపు చివరి క్షణం వరకూ తెలంగాణ బాగు కొరకు తపించిన మహామనిషి ఆర్. విద్యాసాగర్ రావు అని హరీశ్‌రావు కొనియాడారు. ఆయన వర్ధంతి సందర్భంగా వారి సేవలను హరీశ్‌రావు స్మరించుకున్నారు.

## డీజీపీ రేసులో 8 మంది



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 29**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు 8 మంది పేర్లను పంపిన రాష్ట్ర ప్రభుత్వం

రవి గుప్తా (1990 బ్యాచ్), సీవీ ఆనంద్ (1991 బ్యాచ్), డా. జితేందర్ (1992 బ్యాచ్), ఆప్టే వినాయక్ ప్రభాకర్ (1994 బ్యాచ్), కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి (1994 బ్యాచ్), బి. శివధర్ రెడ్డి (1994 బ్యాచ్), డా. సౌమ్య మిశ్రా (1994 బ్యాచ్), శిఖా గోయల్ (1994 బ్యాచ్) పేర్లను పంపిన రాష్ట్ర ప్రభుత్వం

అర్హతల ఆధారంగా జాబితా నుంచి ముగ్గురి పేర్లను సూచిస్తూ తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి పంపనున్న యూపీఎస్సీ ప్రస్తుతం డీజీపీగా కొనసాగుతున్న డా.జితేందర్ ఈ ఏడాది సెప్టెంబర్ 6న పదవీ విరమణ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఈ ఏడాది ఆగస్టు 5న, రవి గుప్తా ఈ ఏడాది డిసెంబర్ 19న పదవీ విరమణ సీవీ ఆనంద్ 2028 జూన్, ఆప్టే వినాయక్ ప్రభాకర్ 2029 అక్టోబర్, బి. శివధర్ రెడ్డి 2026 ఏప్రిల్ 28, డా. సౌమ్య మిశ్రా 2027 డిసెంబర్ 30, శిఖాగోయల్ 2029 మార్చి వరకు సర్వీస్

## ఎంసీహెచ్చార్డీ వైస్ చైర్ పర్సన్ గా శాంతికుమారి!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 29**

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవి నుంచి పదవి విరమణ పొందుతున్న శాంతికుమారిని.. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం ఎంసీహె చ్చార్డీ,వైస్ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి ఎం.రఘునందన్‌రావు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎంసీహె చ్చార్డీ వైస్ చైర్మన్‌తోపాటు డైరెక్టర్ జనరల్ (డీజీ)గా అదనపు బాధ్యతలను కూ డా ఆమెకు అప్పగించారు. శాంతికుమారి ఈ నెల 30న పదవీ విరమణ చేశాక ఈ బాధ్యతలను చేపడతారు. ఇప్పటివరకు ఎంసీహెచ్చా ర్డీ,డీజీగా ఉన్న శశాంక్ గోయల్, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) వైస్ చైర్మన్‌గా బదిలీ అయిన నేపథ్యంలో.. ఆ బాధ్యత లను శాంతికుమారికి అప్పగించారు.

## తెలంగాణ నూతన సీఎస్ నేపథ్యమిదే

### తెలంగాణ సీఎస్‌గా గుత్తివాసి రామకృష్ణారావు

**తాత చంద్రమౌళీశ్వర రావు స్వాతంత్ర్య సమరయోధుడు**

**తండ్రి రైల్వే ఉద్యోగి హైదరాబాద్‌లో స్థిరపడిన కుటుంబం**

**తెలంగాణ సీఎస్‌గా కొడిగెనహళ్లి పూర్వ విద్యార్థి**

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 29**

గుత్తి కోట వీధిలో ఒకప్పుడు ఓనమాలు దిద్దిన కె. రామకృష్ణారావు తెలంగాణ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీగా నియమితులయ్యారు. వీరిది స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబం. గుత్తి పట్టణంలోని కోట ప్రాంతంలో వీరి కుటుంబం ఉండేది. రామకృష్ణారావు తాత(తండ్రికి తండ్రి) కూట్లిగి చంద్రమౌళీశ్వర రావు స్వాతంత్ర్యోద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. తల్లిదండ్రులు గురునాథరావు, భాగ్యలక్ష్మి దంపతులు. గురునాథరావు రైల్వే ఉద్యోగి కావడంతో బదిలీలపై వేర్వేరు ప్రాంతాలకు వెళ్లారు. చివరకు హైదరాబాదులో స్థిరపడ్డారు.

గుత్తి నుంచే ప్రస్థానం

రామకృష్ణారావు గుత్తి కోట వీధిలోని పట్టు కేశవపిళ్లై ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి 5వ తరగతి వరకు చదివారు. శ్రీసత్యసాయి జిల్లా (ఉమ్మడి అనంతపురం జిల్లా) పరిగి మండలంలోని కొడిగెనహళ్లి ఏపీఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివారు. నాగార్జున సాగర్‌లో ఇంటర్, కాన్పూర్ ఐఐటీలో బీటెక్, ఢిల్లీ ఐఐటీలో ఎంటెక్, డ్యూక్ యూనివర్శిటీలో ఎంబీఏ పూర్తి చేశారు. 1991లో ఐఏఎస్ సాధించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని నల్గొండ, మహబూబ్‌నగర్, నిజామబాద్ జిల్లాల సబ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌గా, గుంటూరు, అదిలాబాద్ జిల్లాల కలెక్టర్‌గా, విద్యాశాఖ కమిషనర్‌గా, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శిగా పనిచేశారు. తెలంగాణ ఏర్పడిన తరువాత ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా విధులు నిర్వహించారు.

జ్ఞాపకాలే మిగిలాయి

గుత్తి కోట వీధిలో రామకృష్ణారావు కుటుంబానికి సొంత ఇల్లు ఉండేది. ఇదే మండలంలోని కొత్తపేట గ్రామ పరిధిలో



భూములు ఉండేవి. ఇంటిని అమ్మేశారు. భూములను కూడా విక్రయించారని తెలిసింది. ప్రస్తుతం ఇక్కడ వారికి బంధువులు ఎవరూ లేరు. ప్రాథమిక పాఠశాలలో కలిసి చదువుకున్న చిన్ననాటి స్నేహితులు నాగరాజు, సిఖందర్ తదితరులు ఉ న్నారు. 2014లో కుటుంబ సమేతంగా రామకృష్ణారావు గుత్తికి వచ్చారు. తాను చదువుకున్న పాఠశాలకు వెళ్లి ఆనందంగా గడిపారు. స్నేహితులను కలిశారు. ఆ తరువాత గుత్తికి మరోమారు రాలేదని ఆయన స్నేహితులు తెలిపారు.

గర్వంగా ఉంది

నా చిన్ననాటి స్నేహితుడు తెలంగాణ సీఎస్ కావడం గర్వంగా ఉంది. మేము ఐదో తరగతి వరకూ కలిసి చదువుకున్నాం. చిన్నప్పుడే విడిపోయినా స్నేహాన్ని కొనసాగిస్తున్నాం. నాగరాజు, పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం జిల్లా సహకార శాఖ అధికారి

ఆనందంగా ఉంది

నా చిన్ననాటి స్నేహితుడు తెలంగాణ రాష్ట్రానికి సీఎస్ కావడం ఆనందంగా ఉంది. ఆయన కుటుంబసమేతంగా గుత్తికి వచ్చినప్పుడు మా ఇంటికి వచ్చారు. మేము చదువుకున్న పాఠశాలకు వెళ్లి ఆనందంగా గడిపాము. చిన్ననాటి జ్ఞాపకాలను నేమరువేసుకున్నాము.

## విశాఖ, కుప్పం, గుంటూరు, మేయర్ పదవులు దక్కించుకున్నా టిడిపి

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 29**

విశాఖ గుంటూరు, కుప్పం మేయర్ పదవులను దక్కించుకున్న టీడీపీ.. షాక్ లో వైసీపీ విశాఖ మహానగర పాలక మేయర్ గా పీలా శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. జీవీఎంసీ మేయర్‌గా కూటమి అభ్యర్థి, టీడీపీ కార్పొరేటర్ పీలా శ్రీనివాసరావు ఎన్నికై నట్లు జాయింట్ కలెక్టర్ ప్రకటించి.. ఆయనకు ధ్రువపత్రం అందజేశారు. మహా విశాఖ నగర పాలక సంస్థకు 2021లో ఎన్నికలు జరిగినప్పుడు టీడీపీ అభ్యర్థిగా పీలా శ్రీనివాస రావు పేరును అధిష్ఠానం ప్రకటించింది. అప్పట్లో మెజార్టీ లేకపోవడంతో 'పీలా'కు పదవి దక్కలేదు. నాలుగేళ్ల పాటు పార్టీ బలోపేతానికి చేసిన కృషితో పాటు, వైకాపా ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడిన పీలా శ్రీనివాస రావుకు పార్టీ అధిష్ఠానం మరోసారి అవకాశం కల్పించింది. మేయర్‌గా పీలా ఎన్నికతో జీవీఎంసీ కార్యాలయం బయట టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఆయన అభిమానులు క్రేన్‌పై భారీ గజమాలను తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పీలా శ్రీనివాస రావు మాట్లాడుతూ నిస్వా ర్థంగా పనిచేస్తానన్నారు. సీఎం చంద్రబాబునా యుడు చెప్పినట్టు విలువలతోపాటు పార్టీ, ప్రభుత్వ విధానాలకు లోబడి పనిచేస్తానన్నారు. తనకు మేయర్‌గా అవకాశం కల్పించిన కార్పొరేటర్లు, కూటమి నాయకులకు ధన్యవాదా లు తెలిపారు. గుంటూరు మేయర్‌గా



కోవెలమూడి గుంటూరు మేయర్‌గా కోవెలమూడి రవీంద్ర ఎన్నికయ్యారు. కూటమి బలపరిచిన రవీంద్రకు 34, వైసీపీ మద్దతిచ్చిన వెంకటరెడ్డికి 27 ఓట్లు వచ్చాయి.లి కుప్పం కూడా టీడీపీకే చిత్తూరు జిల్లా కుప్పం పురపాలిక చైర్మన్ ఎన్నికను నిర్వహించారు. ఐదో వార్డు కౌన్సిలర్ సెల్వరాజ్‌ను టీడీపీ అభ్యర్థిగా, హఫీజ్‌ను వైసీపీ ప్రతిపాదించింది. సెల్వ రాజ్‌కు 15 ఓట్లు, హఫీజ్‌కు 9 ఓట్లు వచ్చాయి. దీంతో సెల్వరాజ్ గెలిచినట్లు ప్రకటించారు.

## భూ సమస్యలకు మళ్లీ అప్లై చేయాల్సిందేనా?

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 29**

రాష్ట్రంలోని భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం భూ భారతి పోర్టల్‌ను తీసు కొచ్చిన విషయం తెలిసిందే. దీంతో భూ సమస్యలపై ధరణిలో చేసుకున్న అప్లికేషన్లను రిజెక్ట్? అవుతున్నాయి. భూ భారతి పోర్టల్ అందుబాటులోకి రావడం, అలాగే, కొత్త ఆర్?వోఆర్? చట్టం అమల్లోకి రావడంతో పాత దరఖాస్తులు తిరస్కర ణకు గురవుతున్నాయి. దరఖాస్తుదారులు భూ భారతి పోర్టల్?లోనే మళ్లీ అప్లికేషన్? పెట్టుకోవాలని అధికారులు అంటున్నారు. త్వరలోనే తెలంగాణ వ్యాప్తంగా రెవెన్యూ సద స్సులు నిర్వహిస్తున్నామని, అందులోనూ మాన్యువల్?గా దరఖాస్తులు చేసుకోవ చ్చని అన్నారు. తెలంగాణ లో భూ భారతి పోర్టల్?ను తీసుకొచ్చే సమయానికి ధరణిలో 81,000కుపైగా దరఖాస్తులు పెండింగ్?లో ఉన్నాయి. ధరణిలోని పెండింగ్? దరఖాస్తులను భూ భారతి పోర్టల్?కు బదిలీ చేశారు. భూ భారతి చట్టం తీసుకురావడంతో పాటు తహసీల్దార్?, అడిషనల్? కలెక్టర్?, ఆర్డీవో, కలెక్టర్ స్థాయుల్లో అధికారాలను వికేంద్రీకరించడంతో చిన్నపాటి సమస్యలు తహసీల్దార్?, ఆర్డీవో స్థాయిలోనే పరిష్కారం అవుతాయి. దీంతో ధరణిలోని పెండింగ్? దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను సర్కారు ఆదేశించింది. అయినప్పకటికీ అధికారు లు కారణాలు చెప్పకుండా నే పాత దరఖాస్తులను తిరస్కరిస్తున్నారు. కొన్ని




ప్రాంతాల్లో రిపోర్ట్?లు సైతం పెట్టకుండానే తిరస్కరిస్తు న్నట్లు తెలుస్తోంది. గతంలో పరిష్కారం కాని తమ భూ సమస్యలు ఇప్పుడైనా పరిష్కారం అవుతాయని చాలామంది రైతులు ఇప్పుడు దరఖా స్తులు చేసుకుంటున్నారు. పెట్టుకుంటున్నారు. భూ భారతి పోర్టల్?లో దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తు ను భూ భారతి చట్టంలోని నిబంధనల? కిందే పరిష్కరించాల్సి ఉంది. ఏ దరఖాస్తును తిరస్కరిం చినా సరైన కారణం చెప్పాలి

## ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను ఏర్పాటు చేయాలి...

### సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్..



నివాస్ న్యూస్ ప్రజెంట్

నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను వెంటనే ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో మహిళలు ఎక్కువ ప్రయాణాలు,రాకపోకలు కొనసాగిస్తున్నారని దీనివల్ల ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు లేకపోవడంతో బస్సుల కొరత ఏర్పడటంతో ఉన్న బస్సు కిక్కిరిసిపోయిన జనంతో తల్లడిల్లి ఊపిరి ఆడక సొమ్మసిల్లి పోతున్నారని, వృద్ధులు,వికలాంగులు,చంటి పిల్ల తల్లులు,పురుషులు బస్సులో ఎక్కువ రద్దీ ఉండటంతో సీటు దొరకక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని కొన్ని సందర్భాల్లో సీట్ల కోసం కొట్టుకునే పరిస్థితి ఉందని చివరికి ఆర్టీసీ ఉద్యోగులపై కూడా అసభ్యకరమైన మాటలు,దాడులు కూడా జరుగుతున్నాయని దీనిని నివారించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.మహాలక్ష్మి పథకం కు ముందు రోజుకు సగటున 45 లక్షల ప్రయాణికులు ప్రయాణం చేస్తే ఇప్పుడు సగటున 55 లక్షల మంది ప్రయాణాలు కొనసాగిస్తున్నారని వీటికి సరిపడా బస్సులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఒక్కోసారి ఉన్న బస్సులు కూడా ఆపడం లేదని తెలిపారు.బస్సులు లేకపోవడంతో ఉన్న బస్సుల్లో కూడా పరిమితికి మించి ప్రయాణికులు 170 మంది దాకా ఎక్కి ప్రయాణాలు కొనసాగిస్తున్నారని దీని కారణంగా బస్సుల్లో ఊపిరాడని పరిస్థితి నెలకొందని తెలిపారు. వెంటనే రాష్ట్రంలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను ఏర్పాటు చేయాలని,అదేవిధంగా ఆర్టీసీ ఉద్యోగుల మీద కూడా పనిభారం అధికంగా పడుతుందని బస్సులతో పాటు కొత్త ఉద్యోగాలను భర్తీ చేయాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

## నర్సింగ్ విద్యార్థినుల మృతి పట్ల మక్తల్ ఎమ్మెల్యే. దిగ్భ్రాంతి

నివాస్ న్యూస్ ప్రతినిధి

గద్వాల ఆక్సిడెంట్ ఘటనపై హైదరాబాద్ నుండి స్పందించిన ఎమ్మెల్యే. వాకిటి. శ్రీహరి నర్సింగ్ విద్యార్థినుల మృతిపై డాక్టర్ వాకిటి శ్రీహరి దిగ్భ్రాంతి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ ఘటన చాలా బాధాకరణం ఈ యాక్సిడెంట్ విషయం నన్ను ఎంతగానో కలిచివేసింది ఎమ్మెల్యే ఘటనపై ఆరా జోగులాంబ గద్వాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం రోడ్డుపై నిలబడి ఉన్న నర్సింగ్ విద్యార్థినులపైకి దూసుకెళ్లిన బొల్లేరో వాహనం ఇద్దరు విద్యార్థినులు మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కొత్త హౌజింగ్ బోర్డు మూల మలుపువద్ద ఘటన విషయం తెలిసిన వెంటనే స్థానిక అధికారులతో హైదరాబాద్ నుంచి ఫోన్ లో మాట్లాడి ఆరా తీసిన ఎంఎల్ఏ బాధ్యులపై కఠినంగా శిక్షించాలని ఆదేశం క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచన



## బ్యాంకు అధికారులతో సమీక్ష సమావేశం :జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్



నివాస్ న్యూస్ కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా జూన్ 9 నుండి జూన్ 14వ తేదీ వరకు చెక్ బౌన్స్ కేసుల పరిష్కారం కొరకు లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని కావున బ్యాంకు అధికారులు,ఆర్థిక సంస్థల అధికారులు, ప్రతివాదులు రాజీ మార్గంలో కేసులను త్వరితగతిన పరిష్కరించుకునేందుకు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంగళవారం జిల్లా కోర్టు సమావేశ మందిరంలో బ్యాంక్ అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు పాల్గొన్నారు.

## జామియా మిలియాలో సివిల్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నివాస్ న్యూస్ ప్రతినిధి రామవరం, ఏప్రిల్ 29 : ఢిల్లీలోని జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీ అందిస్తున్న యూపీఎస్సీ సివిల్స్ -2026 ఉచిత శిక్షణకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ.యాకూబ్ పాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత శిక్షణ పొందేందుకు విశ్వవిద్యాలయం అర్హత పరీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ అర్హత పరీక్షలో మెరిట్ సాధించిన వారికి ఏడాది పాటు ఉచిత శిక్షణ, భోజన, వసతి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. యూపీఎస్సీ ఈ ఏడాది ప్రకటించిన సివిల్స్ ఫలితాల్లో జామియా మిలియాలో శిక్షణ పొందిన 32 మంది అభ్యర్థులు సత్తా చాటినట్లు తెలిపారు.

## కృష్ణ మండలంలో రైతుల సమస్యలపై శివరాజ్ పాటిల్ స్పందన



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా.కృష్ణ మండలం.తంగిడి కుసుమూర్తి గ్రామాలలో పండించిన వరిని వెంటనే కొనుగోలు చేయాలని, లారీ కొరతను పరిష్కరించాలని కోరుతూ రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సమస్యలను గుర్తించి, కృష్ణ మండల బి ఆర్ యస్ పార్టీ యువ నాయకుడు శివరాజ్ పాటిల్ , డి ఎం ఓ తో మాట్లాడారు. రైతుల సమస్యలపై వెంటనే స్పందించిన శివరాజ్ పాటిల్, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను తొందరగా పరిష్కరించేందుకు చొరవ తీసుకున్నారు. రైతులకు అనుకూలంగా సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని ఆయన భరోసా ఇచ్చారు

## ఈ రోజు అర్ధరాత్రి లోపు పాక్ పౌరులు దేశం విడిచి పోవాల్సిందేలేకుంటే మూడేళ్లు జైలు



ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 29

కాశ్మీర్ లోయలోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి ఘటన అనంతరం భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ రెండు దేశాలు యుద్ధ సన్నాహాల్లో మునిగిపోయాయి. ముఖ్యంగా, భారత్ ప్రతీకార దాడి చేసేందుకు అదును కోసం ఎదురుచూస్తోంది. దీంతో పాకిస్థాన్ పాలకులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. అదేసమయంలో దేశ భద్రత దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భారత్‌లో ఉంటున్న పాకిస్థాన్ జాతీయుల వీసాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. వీరంతా నిర్దేశిత గడువులోగా దేశం విడిచి తమ స్వదేశానికి వెళ్ళిపోవాలని స్పష్టం చేసింది. పాక్ పౌరులు భారత్ విడిచి వెళ్లేందుకు ఏప్రిల్ 29వ తేదీ అర్ధరాత్రి వరకు గడువు విధించింది. వైద్యం తదితర కారణాలతో మెడికల్ వీసాలపై ఇక్కడకు వచ్చిన వారికి సైతం ఇదే గడువు వర్తిస్తుందని తెలిపింది. గడువులోగా దేశం విడిచి వెళ్లని పక్షంలో వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్ర హోం శాఖ హెచ్చరించింది. కనీసం మూడేళ్లపాటు జైలుశిక్ష విధించే అవకాశం కూడా ఉంది. కేంద్ర ఆదేశాల నేపథ్యంలో దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న పాకిస్థాన్ పౌరులు ఇప్పటికే స్వదేశానికి తిరుగుముఖం పట్టారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీసులు కూడా అప్రమత్తమయ్యారు. రాష్ట్రంలో నివసిస్తున్న పాక్ జాతీయులను గుర్తించి, వారిని గడువులోగా పంపించి వేసేందుకు చర్యలు చేపట్టారు. ముఖ్యంగా, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని స్పెషల్ బ్రాంచ్ అధికారులు నగరంలో నమోదైవున్న పాక్ పౌరుల వివరాలపై ప్రత్యేక దృష్టిసారించారు.

## పద్మ భూషణ్ అవార్డు అందుకున్న నందమూరి బాలకృష్ణ





ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 29

ఈ రోజు ఢిల్లీలో పద్మభూషణ్ అవార్డు అందుకున్న నందమూరి బాలకృష్ణ కి హృదయపూర్వక శుభాకాంక్షలు. మంచితనం, ముక్కుసూటి మనస్తత్వం వెరసి బాలయ్యకి ఈ పురస్కారం ఇంకో కొత్త బాధ్యత.

## మావోయిస్టు పార్టీతో చర్చలు జరపాలి

హనుమకొండ జిల్లా ఏప్రిల్ 29 నివాస్ న్యూస్ ప్రతినిధి:- ఆదివాసీలను అడవుల నుంచి వెళ్లగొట్టి కార్పొరేట్లకు ఖనిజ సంపద అప్పగించే కుట్ర ఆపరేషన్ కగార్‌ను ఆపడం కేంద్రంపై రాష్ట్ర సర్కార్ ఒత్తిడి తేవాలి దళిత గిరిజన ఆదివాసీ ప్రజా సంఘాల డిమాండ్ హనుమకొండ అంబేద్కర్ సెంటర్ ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వ బలగాలు మావోయిస్టులపై హత్యా కాండ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామనీ, ఆ ఆపరేషన్‌ను వెంటనే ఆపాలని దళిత గిరిజన ఆదివాసి ప్రజా సంఘాల నాయకులు కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగాప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ సిద్ధబోయిన లక్ష్మీనారాయణ మాట్లాడుత మావోయిస్టు పార్టీ ప్రతినిధులను చర్చలకు పిలవాలని మావోయిస్టు పార్టీని అంతం చేయాలని ఛత్తీస్‌గఢ్ దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో బలగాలను మోహరించి వారి తుడిచిపెట్టాలని కేంద్రం ప్రకటించిందనీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా చివరి మావోయిస్టును చంపేదాకా వదిలిపెట్టబోమని మాట్లాడటం ప్రజాస్వామిక దేశంలో అత్యంత అభ్యంతకర విషయం అని తెలిపారు. సైన్యం తమ సొంత ఆస్తిగా ఆయన మాట్లాడటాన్ని ఖండిస్తున్నామన్నారు. చర్చలకు పిలవాలని మావోయిస్టు పార్టీ ప్రతినిధులు అడుగుతుంటే వారిని గౌరవించి పిలువకుండా తుదిముట్టించేదాకా వదలబోమనటం దుర్మార్గమన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో ఛత్తీస్‌గఢ్ అడవుల్లో ఆదివాసీలను నిర్మూలించే పద్ధతిని మోడీ సర్కారు కొనసాగిస్తున్నదన్నారు. సాయుధలైన మావోయిస్టులకు, పోలీసు బలగాలకు మధ్య




జరుగున్న యుద్ధంలా అది లేదనీ, బలగాలు అటవీ ప్రాంతాన్ని చుట్టుముట్టి ఆదివాసీలను భయభ్రాంతులకు గురిచేసి వారిని అడవుల నుంచి వెళ్లగొట్టేలా ఉందని చెప్పారు. అక్కడ మానవ, ఆదివాసీ, గిరిజన హక్కులను హరణ జరుగుతున్నదని వాపోయారు. ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతంలోని విలువైన ఖనిజ సంపదను స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్ర దాని వెనుక ఉన్నదని విమర్శించారు. ఆపరేషన్ కగార్‌లో తెలంగాణలోని రెండు మండలాలు కూడా ఉన్నాయని తెలిపారు. భారత్ సమ్మిట్‌లో సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యం, ఆదివాసీ, గిరిజన హక్కులపై కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్‌లు చేస్తే సరిపోదనీ, ఆదివాసీలపై జరుగుతున్నదాడిని ఆపేలా కేంద్రంపై ఒత్తడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు

## సమ్మయ్య నగర్ ఇంజనీరింగ్ కాలనీకి ఇండ్ల పట్టాలు ఇవ్వాలి రిలే నిరహ దీక్షలు





హనుమకొండ జిల్లా ఏప్రిల్ 29 నివాస్ న్యూస్ ప్రతినిధి:- సమ్మె నగర్ ఇంజనీరింగ్ కాలనీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని రిలే నిరహదీక్షలు సమ్మయ్య నగర్ స్మారక కేంద్రం వద్ద తవటం వెంకన్న కుక్కముడి రవీందర్ అధ్యక్షతన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి కేయూ ప్రొఫెసర్ శ్రీనివాస్ సిపిఎం జిల్లా కమిటీ నాయకులు ఎం చుక్కయ్య జి వెంకట్ మండల కమిటీ నాయకులు కే ప్రసాద్ వీ రాజు అరుణ లత అనిత సమ్మయ్య నగర్ నాయకులు కందుకూరి విరాట్ మహిళా నాయకులు ఏ రాధిక సుజాత అక్క రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు జి ప్రభాకర్ రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ సమ్మయ్య నగర్ ఇంజనీరింగ్ కాలనీ గత 30 సంవత్సరాల నుండి అనేక పోరాటాలు చేసి కొంతమందికి పట్టాలు వచ్చే విధంగా చేసింది కానీ గత 30 సంవత్సరాల నుండి సమయ నగర్ ఇంజనీరింగ్ కాలనీలో దాదాపుగా 186 మందికి ప్రభుత్వాలు టిడిపి అయితే నేమి టిఆర్ఎస్ అయితే నేమి ప్రజలకు ఓట్లు వేయించుకొని పట్టాలి ఇవ్వకుండా కుట్ర పన్నారు పట్టాలు ఇచ్చినటువంటి వాళ్లకు ఇంటి నెంబర్స్ ఇవ్వట్లేదు మెయిన్ రోడ్డుకు సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని సైడ్ డ్రైనేజీ తులసి బార్ నుండి 100 ఫీట్ రోడ్ మీదుగా ప్రెసిడెంట్ స్కూల్ వరకు నిర్మించలేదు అందుకోసం ఇప్పుడున్న ప్రభుత్వము వెంటనే పట్టాలు ఇంటి నెంబర్స్ మంజూరు చేయాలని ఈ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు నిరంతరము పోరాటం చేస్తామని అధికార యంత్రాంగము వెంటనే స్పందించి

సమస్యను పరిష్కారం చేయాలని అన్నారు సిపిఎం మండల కార్యదర్శి వి వీరన్న మాట్లాడుతూ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు మున్సిపల్ ఆఫీస్ ముందు కలెక్టర్ ఆఫీస్ ముందు కంటిన్యూగా ఈ ప్రోగ్రాం చేపడుతామని మొత్తం డివిజన్లో ఉన్నటువంటి ప్రజలందరినీ ఏకం చేసి పోరాటాలు చేస్తామని వెంటనే స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు స్పందించి సమస్యను పరిష్కారం చేయాలని అన్నారు వి వీరన్న సిపిఎం హనుమకొండ పశ్చిమ మండల కార్యదర్శి

## కుషాయిగూడ లో ఘనంగా చల్లా ప్రభాకర్ జన్మదిన వేడుకలు





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి కుషాయిగూడ

మేడ్చల్ జిల్లా: కుషాయిగూడ లో చల్లా ప్రభాకర్ బాల్యం నుంచి ఆర్ ఎస్ ఎస్ స్వయం సేవకుడిగా శ్రీ సరస్వతి శిశు మందిరం స్కూల్ విద్యార్థిగా ఏ.బి.వి.పి విద్యార్థి నాయకుడిగా భజరంగ్ దళ్ నాయకుడిగా బి.జె.వై.యం యువ నాయకుడిగా హిందుత్వ భావాలతో నా ధర్మం ఏ ద్యేయంగా కాషాయ జెండానే ప్రాణంగా అణచివేయ బడుతున్న హిందూ ధర్మం కోసం నమ్ముకున్న సిద్ధతం కోసం హిందూ సమాజం రక్ష్యనే సంకల్పనాతో హిందూ సమాజంలో చైతన్య కోసం శ్రీ రామ నవమి శోభాయాత్ర, హనుమాన్ జయంతి ర్యాలీలు,గణేష్ ఉత్సవ లతో ఎంతో మంది హిందు యువకులను హిందూత్వము వైపు నడిపించి హిందుత్వ వాదిగా, గోవులను రక్షించి గో సేవకుడిగా మతమార్పిడి ని అడ్డుకుండు ధర్మ రక్ష కుడిగా, ఎంతో మంది బీజేపీ కార్యకర్తలను తయారు చేసిన యువ నాయకుడిగా ఎన్నో సేవకార్యక్రమలు ఏర్పాటు చేసి ప్రజా సేవకుడిగా ,ప్రజల సమస్యల పై పోరాడుతున్న ప్రజా నాయకుడుగా చర్లపల్లి డివిజన్ బిజెపి అధ్యక్షులుగా మరి ఎన్నో ప్రజలకు సేవలు చేసుకుంటూ నిండునురేళ్ళు వర్ధిల్లాలని మీ స్నేహబృందం,కుషాయిగూడ.చర్లపల్లి ప్రజలు ఆ దేవుడిని పర్థిస్తున్నారు. మా తమ్ముడు ప్రియతమా చల్లా ప్రభాకర్ గారికి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు చంచల సంతోష్ కుమార్ నివాస్ న్యూస్ మల్కాజ్గిరి రిపోర్టర్

## బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ వాయిదా

నివాస్ న్యూస్ ప్రతినిధి న్యూఢిల్లీ బ్యూరో : మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. వైఎస్ అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, డి శివ శంకర్ రెడ్డి, గజ్జల ఉదరు కుమార్ రెడ్డికి ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలని వివేకా కుమార్తె సునీత నర్రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను మంగళవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజరు కుమార్‌తో కూడిన దిసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. డి శివశంకర్ రెడ్డి తనయుడు జైలుకు వెళ్లి సాక్షులను బెదిరిస్తున్నారని, కనుక వారి బెయిల్ రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌పై కౌంటర్ దాఖలు చేసేందుకు తమకు సమయం ఇవ్వాలని వైఎస్ అవినాష్ రెడ్డి తరపు సీనియర్



న్యాయవాది రంజిత్ కుమార్ కోరారు. దీంతో సమ్మతించిన సుప్రీంకోర్టు ధర్మాసనం తదుపరి విచారణను జులై 21కి వాయిదా వేసింది. ఈలోపు ప్రతివాదులు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది.

# సీఐడీ విభాగంలో 28 హోంగార్డ్ పోస్టులకు నోటిఫికేషన్!



అమరావతి నివాస్ న్యూస్. ఏప్రిల్ 29

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఐడీ విభాగంలో 28 హోంగార్డు పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశారు. వచ్చేనెల మే 1 నుంచి 15వ తేదీ వరకూ మహిళలు, పురుషుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఇంటర్ అర్హతతో 18 ఏళ్ల నుంచి 50 ఏళ్ల వయస్సు ఉన్న ఈ పోస్టులకు అప్లై చేసుకోవచ్చు. అభ్యర్థులకు కచ్చితంగా కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి, డ్రైవింగ్ లైసెన్స్,ఎల్ఎంవీ లేదా హెచ్ఎంవీ,కూడా కలిగి ఉండాలి. https//apcid.gov.in ద్వారా దరఖాస్తులు చేయాలి. సమాచారం కోసం డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ క్రైమ్ ఇన్విగేషన్ డిపార్ట్మెంట్ ఆంధ్ర ప్రదేశ్ ఏపీ పోలీస్ హెడ్ క్వార్టర్స్ మంగళగిరి 9440700860కు సంప్రదించవచ్చని ఏపీ సీఐడీ విభాగం అధికారులు పేర్కొన్నారు.

# వైరల్ చేస్తారు తస్మాత్ జాగ్రత్త




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 29

కుమారీ ఆంటీని ఫేమస్ చేశారు!
హెూటల్ లేకుండా పోయింది!!
బర్రెలక్కని ఫేమస్ చేశారు!
అడ్రస్ లేకుండా పోయింది!!
ఎవడో రాకేష్ మాష్టారు ని ఫేమస్ చేసారు!
తాగించి వాగించి పైకి పంపారు!!
వేణుస్వామి ని ఫేమస్ చేసారు!
అతగాడేమో వాని జాతకమే చూసుకోవడం మానేసాడు!!
పూసలమ్మే మోనాలిసాని ఫేమస్ చేశారు!
మూవీ డైరెక్టర్ జైలుకి వెళ్ళాడు. ఇప్పుడు దేఖే వాడే లేడు!!
అఘోరీ అని ఒకణ్ణి ఫేమస్ చేశారు!
వాడేమో ప్రేమ దోమ అని వెధవ అయ్యాడు!!
ఆలేఖ్య పచ్చళ్ళమ్మే వాళ్ళని ఫేమస్ చేశారు!
మొత్తం దుకాణమే సర్దేసేలా చేశారు!!
సోషల్ మీడియా
గోడలెక్కించి పైకి లేపి ఫేమస్ చేస్తారు

ఎత్తినంత సేపు ఉంచకుండా కింద పడేస్తారు మీ తస్సాదియ్య... ఏందిరా ఈ అన్యాయం...? ఓ ఎం జి ఇంకా నెక్స్ట్ ఎవరో ఫేమస్ అయేది వాళ్ళ గతి ఏంటో.

# పంచాయతీ వర్కర్లకు హాఫ్డే వర్క్

## ఎండల తీవ్రత నేపథ్యంలో పీఆర్ శాఖ నిర్ణయం




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 29 హైదరాబాద్ : పంచాయతీ వర్కర్లకు పంచాయతీరాజ్ శాఖ హాఫ్డే పనిచేసే అవకాశం కల్పించింది. ఎండల తీవ్రత దృష్ట్యా పంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బంది, మల్టీపర్పస్ వర్కర్లు ఉదయం ఆరు గంటల నుంచి 11 గంటల వరకు పనిచేసే వెసులుబాటు కల్పించింది. ఈ సమయంలో పంచాయతీకి సంబంధించిన పని పూర్తికాకపోతే అవసరమైతే సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు పనిచేయవచ్చని పీఆర్శాఖ కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో రోజురోజుకూ ఎండల తీవ్రత పెరిగిపోతుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నది.

# షామీర్ పేట్ ఎస్ఐ చెత్త తెలివి!

## చెత్త బుట్టలో లంచం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 29

షామీర్ పేట్ పోలీసు స్టేషన్ లో పరుశురాం అనే ఎస్ఐ లంచం తీసుకొని దొరకకుండా ఉండడానికి చెత్త తెలివి ప్రదర్శించాడు అక్కడే మఫ్టీ లో ఉన్న ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా అడ్డంగా దొరికిపోయాడు. ఈ సంఘటన లో ట్విస్టులు వెలుగులోకి వచ్చాయి. అరగంట పాటు సాగిన ఈ ఆసక్తికరమైన సంఘటన అచ్చం సినిమా ను తలపించే విధంగాఉంది. షామీర్ పేట్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ పరుశురాం లంచం డబ్బులు ముట్టడానికి చేసిన ప్రయత్నం ఏసీబీ అధికారులనే ఆశ్చర్యానికి గురి చేసింది. సోమవారం షామీర్ పేట్ ఎస్ఐ పరుశురాం వంట నూనె కేసులో నిందితుల నుంచి సోమవారం 22 వేల రూపాయాలు లంచం తీసుకునేందుకు ఎస్ఐ పరుశురాం ప్రయత్నించాడు ముందుగా కేసులో ఉన్న నిందితులు సోమవారం మధ్యాహ్నం 1 గంటలకు పోలీస్ స్టేషన్కు వచ్చారు. వారు తీసుకు వచ్చిన లంచం డబ్బును ముందు గా ఎస్ఐ పరుశు రాం తన కుడి కాలు పక్కను ఉన్న చెత్త డబ్బాలో వేయించా డు. ఆ తర్వాత చెత్త డబ్బాను కుడి నుంచి ఎడమ కాలు దగ్గరకు మార్చాడు.. అనంతరం డబ్బు తీసుకువచ్చిన వారిని మర్యాదపూర్వకం గా స్టేషన్ బయటి వరకు దగ్గర ఉండి పంపించాడు. ఆ తర్వాత తన సీటు దగ్గర కూర్చోన్ని 10 నిమిషాలు ఆగిన తర్వాత చెత్త డబ్బాలో ఉన్న 22 వేల రూపాయాలను చేతితో తీసుకున్నాడు. ఈ విషయం అక్కడే మఫ్టీలో ఉన్న ఏసీబీ అధికారులు పసిగట్టగానే ఎస్ఐ పరుశు రాం ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అతనిని అదుపులోకి తీసుకుని విచారించగా ఇదే నిందితుల నుంచి ఏప్రిల్ 21 వ తేదిన 2 లక్షల రూపాయాలను లంచంగా తీసుకున్న వ్యవహారాన్ని ఏసీబీ అధికారులు రాబట్టారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా లేదా వాట్సాప్ నెంబర్ 94404-46106కు సమాచారం అందించాలని ఏసిబి అధికారులు సూచించారు.

# మేడ్చల్‌లో భారీ అగ్ని ప్రమాదం



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 29

మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలో బాసరగాడిలో గల కేకేసీ ఎలక్ట్రికల్స్ అనే ఫ్యాన్ తయారీ పరిశ్రమలో ఈ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. అగ్ని ప్రమాదం జరగడంతో స్థానికులు తీవ్ర భయాందో ళనలు చెందుతున్నారు. వెంటనే పోలీసులకు, ఫైర్ సిబ్బందికి స్థానికులు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి పోలీసులు ఫైర్ సిబ్బంది చేరుకున్నారు. మంటలను అదుపు చేసేందుకు ఫైర్ సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. భారీగా మంటలు వ్యాపించడంతో చుట్టూ పక్కల పొగలు అలుముకున్నాయి. పొగలు దట్టంగా వ్యాపించడంతో చుట్టుపక్కల స్థానికులు శ్వాస తీసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. స్థానికులను భద్రత పరంగా సంఘటన స్థలం నుంచి పోలీసులు దూరంగా పంపించి వేస్తున్నారు. ఈ ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియా ల్సి ఉంది. అసలు ఈ ప్రమాదం ఎలా చోటు చేసుకుందనే విషయంపై పోలీసులు విచారణ చేస్తున్నారు. అయితే వరుస అగ్ని ప్రమాదాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని, పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా ప్రభుత్వం కఠినమైన భద్రతా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# పహల్గాం ఉగ్రదాడి హేయం

పల్నాడు జిల్లా :నివాస్ న్యూస్ ప్రతినిధి పహల్గాంలో ఉగ్రవాదుల దాడి అత్యంత హేయమైన చర్య అని, ఈ దాడులను కులమతాలను అతీతంగా ప్రతి ఒక్కరూ ఖండించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయన నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో నూతనంగా నిర్మించిన సిపిఎం కార్యాలయాన్ని ప్రారంభించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య ఎర్ర జెండాను ఆవిష్కరించారు. పుచ్చలపల్లి సుందరయ్య తదితరుల చిత్రపటాలకు వి.శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు గద్దె చలమయ్య పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో ముందుగా పహల్గాం మృతులకు సంతాపం ప్రకటించారు. అనంతరం వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇష్టానుసారంగా సుంకాల పేరుతో ప్రపంచ దేశాలపై వాణిజ్య యుద్ధం ప్రకటించారని తెలిపారు. భారతీయ విద్యార్థులను సంకెళ్లు వేసి స్వదేశానికి పంపడం దుర్మార్గమన్నారు. ఇటువంటి ట్రంప్‌ను మోడీ ప్రాణస్నేహితుడని భుజాలపైకి ఎత్తుకోవడం సిగ్గుచేటని తెలిపారు. అన్ని రంగాల్లో అమెరికాకు చైనా పోటీగా నిలుస్తున్నందున ఆ దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయాలని ట్రంప్ చూస్తున్నారని వివరించారు. చైనా నుండి 150 దేశాలకు అవుతున్న ఎగుమతులను అడ్డుకోవాలనే ట్రంప్ విధానాలకు చైనా దీటుగా సమాధానం చెబుతోందన్నారు. పెట్టుబడిదారీ విధానాలను ఢకొట్టగలిగే శక్తి సోషలిస్టు దేశాలకు మాత్రమే ఉందని తెలిపారు.

# నేడు పెద్దపల్లి జిల్లా బంద్

పెద్దపల్లి జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్29



పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడికి వ్యతిరేకంగా పెద్దపల్లిలో బంద్ నిర్వహి స్తున్నారు. ఉగ్రదాడిలో చనిపోయిన మృతుల ఆత్మకు శాంతిచేకూరాలని కోరూతూ పెద్దపల్లి చాంబర్ ఆఫ్ కామర్స్ బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో పట్టణంలో వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ పాటిస్తున్నారు. ఒక్క షాపు కూడా తెరచుకోక పోవడంతో వీధులన్నీ బోసిపోయి కనిపిస్తున్నా యి. పెద్దపల్లి కూరగాయల మార్కెట్ జెండా చౌరస్తా కామన్ రోడ్‌లో బంద్ సంపూర్ణంగా జరుగుతున్నది. పెహల్‌గామ్ ఉగ్రదాడితో కేంద్ర ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. కశ్మీర్ లోయలో భద్రతను కట్టుదిట్టం చేసింది. ఉగ్రవాదుల కోసం ఐదు రోజులుగా వేట కొనసాగిస్తోంది. ఈ నేప థ్యంలోనే కశ్మీర్ ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. కశ్మీర్‌లోని పలు పర్యాటక ప్రాంతాలను మూసివేసింది. పెహల్‌గామ్ ఉగ్రదాడిపై ఆగ్రహంతో ఉన్న సైన్యం.. కశ్మీర్‌లోని ఉగ్రవాదుల ఇళ్లను ధ్వంసం చేస్తున్న విషయం తెలిసిందే. ఇందుకు ప్రతీకారంతో రగిలి పోతున్న ముష్కరులు.. పెద్ద ఎత్తున దాడులు, హత్యలకు ప్లాన్ చేస్తున్నట్లు నిఘా వర్గాల నుంచి హెచ్చరికలు వస్తున్నాయి. కశ్మీర్ లోయలో మరిన్ని ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందన్న నిఘా సంస్థల హెచ్చరికలతో అప్రమత్తమైన ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. కశ్మీర్‌లో మొత్తం 87 పర్యాటక ప్రాంతాలుండగా.. అందులో 48 ప్రాంతాలను మూసివేసింది. ఆ ప్రాంతా ల్లో సాయుధ బలగాలతో భద్రత కల్పించిన తర్వాతే వాటిని తిరిగి ఓపెన్ చేస్తామని వెల్లడించింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న టూరిస్ట్ ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు తెలిపింది.

# ఈ ఏ పి సి ఈ టి నేటినుంచి ఎప్ సెట్ ఎగ్జామ్స్ నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 29



తెలంగాణలో నేటి నుంచి రెండు రోజుల పాటు ఎప్ ( ఈ ఏ పి సి ఈ టి ) సెట్ ఎగ్జామ్స్ జరగనున్నాయి. మంగళ, బుధవారాల్లో అగ్రికల్చర్, ఫార్మసీ స్ట్రీమ్ పరీక్షలు జరగనున్నాయి. ఇక మే 2 నుంచి 4 వరకు ఇంజనీరింగ్ స్ట్రీమ్ పరీక్షలు జరగనున్నాయి. ఎప్ సెట్ పరీక్షకు 3 లక్షల 6 వేల 796 దరఖాస్తులు వచ్చాయి. ఇంజనీరింగ్ స్ట్రీమ్‌లో 2 లక్షల 20 వేల 49 దరఖాస్తులు వచ్చాయి. ఈసారి ఏపీ విద్యార్థులకు అవకాశం లేకపోవడంతో గతేడాది కన్నా ఇప్పుడు దరఖాస్తులు తగ్గాయి. ప్రతి రోజూ రెండు సెషన్లలో పరీక్షలు జరగనున్నాయి. మార్నింగ్ సెషన్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఎగ్జామ్ జరగనుంది. ఇక మధ్యాహ్నం సెషన్ 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరగనుంది. ఇక తొలిసారిగా ఎప్ సెట్ హాల్ టికెట్లపై క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేశారు. ఎగ్జామ్ సెంటర్ రూట్ మ్యాప్ తెలుసుకునే అవకాశం కల్పించారు. ఇక ఎగ్జామ్‌కు ఒక నిమిషం నిబంధన అమల్లో ఉంది. ఒక్క నిమిషం ఆలస్యం అయిన ఎగ్జామ్ సెంటర్‌లోకి అనుమతించరు. మార్నింగ్ సెషన్ ఎగ్జామ్‌కు ఉదయం 7.30 గంటలకు.. మధ్యాహ్నం సెషన్ వారికి 1.30గంటల నుంచి పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఇస్తారు. ఇక బయోమెట్రిక్ హాజరు తీసుకోనున్నారు. చేతులపై మెహందీ, టాటూ, ఇంక్ మొదలైన డిజైన్లు ఉండకూడదని సూచించారు. ఫొటో ఐడీ, హాల్ టికెట్, బ్లాక్/బ్లూ బాల్ పాయింట్ పెన్ను మాత్రమే అనుమతి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు.

# బాసర ట్రిపుల్ ఐటీ లో మెస్ లకు ఆన్లైన్ టెండర్ల

నిర్మల్ జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 29



నిర్మల్ జిల్లాలోని బాసర ట్రిపుల్ ఐటీ క్యాంపస్ లో నాలుగు మెస్ లకు ఆన్ లైన్ టెండర్లు పిలిచింది. మార్చి 20వ తేదీ నుంచి టెండర్ల ప్రక్రియ ప్రారంభం అయింది. అయితే, వచ్చిన ప్రైస్ బిడ్ లను తెరిచి టెక్నికల్ ప్రాసెస్ పూర్తి చేసింది కమిటీ. ఇంకా ఫైనాన్స్ అర్హతలను చూసి అర్హులైన వారికి కమిటి ఆమోదంతో పాటు ప్రభుత్వ అనుమతితో మెస్ టెండర్లను అధికారులు ఖరారు చేయనున్నారు. కాగా, ట్రిపుల్ ఐటీలో నాలుగు మెస్ లకు గాను 38 బిడ్లు వచ్చాయి. టెం డర్ నియమనిబంధనల ప్రకారం ఎవరు అర్హత సాధిస్తే వారికి టెండర్లు దక్కే అవకాశం ఉంది. అయితే, మెస్ టెండర్ల ఎంపిక ప్రక్రియపై ట్రిపుల్ ఐటీ వీసీ గోవర్ధన్ స్పందిం చారు. ఇంకా టెండర్ల ఎంపి క ప్రక్రియ కొనసాగుతుంది అని తెలిపారు. ఇప్పటి వరకు ఎవ్వరికి ఇంకా టెండర్లు అనేది నిర్ధారించలేదు అని తేల్చి చెప్పారు. టెండర్ల ప్రక్రియ పూర్తి అయ్యాక మరిన్నీ వివరాలు వెల్లడిస్తాం అన్నారు.

# రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లో భారీ దోపిడీ


నిజామాబాద్ జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 29




నిజామాబాద్ నుంచి తిరుపతి వెళ్తున్న రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లో భారీ దోపిడీ జరిగింది. అనంతపురం జిల్లాలోని గుత్తి వద్ద ఈ తెల్లవారుజామున 1.30 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. అమరావతి ఎక్స్‌ప్రెస్‌కు లైన్ క్లియర్ చేసేందుకు గుత్తి శివారులో రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌ను నిలిపారు. అప్పటికే అక్కడ మాటువేసిన ఐదుగురు దుండగులు రైలులోకి చొరబడ్డారు. మొత్తం పది బోగీల్లో దోపిడీకి పాల్పడ్డారు. ప్రయాణికుల బంగారం, నగదుతోపాటు విలువైన వస్తువులను ఎత్తుకెళ్లారు. ఈ ఘటనపై బాధితులు తిరుపతి రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# రూ.6.60 లక్షల కోట్లతో రుణప్రణాళిక

నివాస్ న్యూస్ ప్రతినిధి




అమరావతి బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వం 2025-26 ఆర్థికసంవత్సరానికి రూ.6.60 లక్షల కోట్లతో వార్షిక రుణ ప్రణాళికలను విడుదల చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన మంగళవారం 231వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గత ఏడాది (2024-25)తో పోలిస్తే 22శాతం అదనంగా రుణప్రణాళికను విడుదల చేశారు. గత ఏడాది వార్షిక రుణ ప్రణాళిక రూ.5.40 లక్షల కోట్లు ఉండగా ఈ ఏడాది రూ.6.60 లక్షల కోట్లకు లక్ష్యాన్ని పెంచారు. ఇందులో వ్యవసాయానికి రూ.3.06 లక్షల కోట్లు, ఎంఎస్ఎంఇ రంగానికి రూ.1.28 లక్షల కోట్లు మొత్తంగా ప్రాధాన్యతా రంగానికి రూ.4.58 లక్షల కోట్లు కేటాయించారు. ప్రాధాన్యేతర రంగానికి రూ.2.02 లక్షల కోట్లు నిర్దేశించారు. గతేడాది లక్ష్యానికి మించి రూ.6,83,672 కోట్ల రుణాలు మంజూరు చేశారు. లక్ష్యంలో ఇది 127 శాతం వృద్ధి. గత ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రంగానికి రూ.2.64 లక్షల కోట్లు లక్ష్యంగా పెట్టుకోగా రూ.3.07 లక్షల కోట్లు కేటాయించి 116 శాతం వృద్ధి సాధించారు. ఇందులో ఖరీఫ్‌లో రూ.1,69,797 కోట్లు, రబీలో రూ.1,37,291 కోట్లు రుణాలు ఇచ్చారు. ఎంఎస్ఎంఇ రంగానికి గత సంవత్సరం రూ.85 వేల కోట్లు ఇవ్వాలని నిర్దేశించుకోగా రూ.95,620 కోట్లు ఇచ్చారు. వాటిల్లోనూ మైక్రో ఎంటర్‌ప్రైజెస్‌కు రూ.49,522 కోట్లు, స్మాల్ ఇండిస్ట్రీస్‌కు రూ.27,632 కోట్లు, మీడియం ఎంటర్‌ప్రైజెస్‌కు రూ.18,138 కోట్లు ఇచ్చినట్లు బ్యాంకర్లు తెలిపారు. అనంతర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రుణ ప్రణాళిక అమలులో వృద్ధి రేటు పడిపోతోందని అన్నారు. 2023-24లో 138 శాతంగా వృద్ధి ప్రణాళిక ఉంటే 2024-25లో 127 శాతానికి తగ్గిందని చెప్పారు. అనంతరం సిఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ఏ రంగం పురోగతి సాధించాలన్నా బ్యాంకుల మద్దతు తప్పనిసరని అన్నారు. వివిధ రంగాల్లో భారీ ప్రాజెక్టులు వస్తున్నాయని, వాటికి అవసరమైన ఆర్థిక మద్దతు ఇవ్వాలని సూచించారు. ఇంటికో ఎంటర్‌ప్రైన్యూర్ లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలోనూ ఎంఎస్ఎంఇలు, రతన్‌టాటా ఇన్నోవేషన్‌హబ్‌లు ఏర్పాటు చేసున్నట్లు పేర్కొన్నారు.

# శక్తి మనదే స్ఫూర్తి మనది మహిళా శక్తికి తిరుగులేదన్న మంత్రి సీతక్క

## ఘనంగా జరిగిన టీసిఇఐ స్త్రీ శక్తి అవార్డ్స్ 2025 ప్రధానోత్సవం

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 29

మహిళలు తలచుకుంటే అసాధ్యాలు కూడా సులభ సాధ్యాలవుతాయని, అందుకు ఎందరో మహిళల విజయాలు మన కళ్ల ముందే నిదర్శనంగా నిలుస్తున్నాయని గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు. తెలంగాణ చాంబర్ ఆఫ్ ఇవెంట్స్ ఇండస్ట్రీ (టీసిఇఐ) ఆధ్వర్యంలో జరిగిన ప్రతిష్టాత్మక 7 ఎడిషన్ స్త్రీ శక్తి అవార్డ్స్ 2025 కార్యక్రమం సోమవారం మాధాపూర్‌లోని హెచ్ఐసిసిలో ఘనంగా నిర్వహించారు హాజరైన సీతక్క స్త్రీ శక్తి అవార్డుల ప్రధానోత్సవాన్ని ప్రారంభించారు. స్త్రీ శక్తి అవార్డులకు ఎంపికైన వారికి అవార్డులను బహుకరిస్తూ మంత్రి సత్కారం చేశారు. మహిళ సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, ముఖ్యంగా 'ఇందిరా మహిళ శక్తి పథకం' వంటి వాటి గురించి ప్రస్తావించారు. మహిళలు స్వయం ఉపాధి సాధించేందుకు అన్ని విధాలుగా తాము ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. ప్రత్యేక ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక సృజనాత్మక పరిశ్రమలు శాఖ ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ మాట్లాడుతూ స్త్రీ శక్తి అవార్డ్స్ వంటి కార్యక్రమాలు మహిళలు ఉన్నత స్థానాల్లోకి రావడానికి దోహదపడతాయని చెప్పారు. సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్) సీఈఓ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ, గ్రామీణ మహిళా ఉద్దీపనకర్తల గుర్తింపులో భాగస్వామ్యం కావడం గర్వంగా ఉందని అన్నారు. టీసీఇఐతో కలిసి సెర్ప్ ఆధ్వర్యంలో మహిళలకు ఈవెంట్ మేనేజర్లుగా శిక్షణ ఇవ్వడం ప్రారంభించినట్లు చెప్పారు టీసీఇఐ అధ్యక్షుడు బలరాం బాబు, స్త్రీ శక్తి అవార్డ్స్ కన్వీనర్ మిల్లెట్ బ్యాంక్ వ్యవస్థాపకురాలు విశాలరెడ్డి మాట్లాడుతూ, స్త్రీ శక్తి వేదిక మరింత విస్తరిస్తోందని, భవిష్యత్‌లో మహిళల పాత్రను మరింత విస్తృత పరిచేలా సృజనాత్మక ఆర్థిక వ్యవస్థపై ప్రత్యేక కాన్ఫరెన్స్ ఏర్పాటు చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక, గౌరవ అతిథులుగా తెలంగాణ టూరిజంకు చెందిన ప్రకాశ్ రెడ్డి (ఐపీఎస్ ), టూరిజం శాఖ డైరెక్టర్, జడ్. హనుమంత్ కొండిబా (ఐఎఎస్ ), కింగ్‌డమ్ ఆఫ్ లెసోతో హానరరీ కాన్సుల్, సురత్ సింగ్ మల్హోత్రా, హెచ్‌వైఎస్ఇఎ అధ్యక్షుడు ప్రశాంత్ నదేండ్ల, ఫిక్కి చైర్‌పర్సన్, ప్రతిభా కుందా, యునైటెడ్ వే హైదరాబాద్ చైర్‌పర్సన్ బోర్డ్ మెంబర్ డాక్టర్ కిరణ్మయి పెమ్మసాని పెండ్యాల,ఫీనిక్స్ గ్రూప్, ఎవిపి డిజైన్ విభాగంకు చెందిన




హర్షిత అట్లూరి, రైనా సోషల్ ఇనిషియేటివ్ ఫౌండేషన్ డైరెక్టర్ సంగీతా వర్మ లు కూడా హాజరయ్యారు

4 విభాగాల్లో 50 మంది అవార్డు గ్రహీతలు వీరే

అసాధారణ మహిళలకు అందించే స్త్రీ శక్తి అవార్డ్స్ 2025 కోసం దేశవ్యాప్తంగా 250 మందికి పైగా మహిళలు దరఖాస్తు చేయగా 4 విభాగాల్లో 50 మంది మహిళలు ఎంపికయ్యారు: అత్యున్నత గౌరవమైన స్త్రీ రత్న , స్త్రీ మూర్తి, స్త్రీ శక్తి మరియు ప్రత్యేక ఎస్ హెచ్ జి మహిళా విభాగం అవార్డును అందజేశారు. దేశవ్యాప్తంగా 15 ఏళ్లకు పైగా హాస్పిటాలిటీ, సృజనాత్మక కళలు, సాంస్కృతిక, సామాజిక రంగాల్లో విశేష సేవలు అందించిన మహిళా ప్రముఖులు రాజనీ నాయర్ డెబ్, మాలిని దివాకల, పుష్ప భాస్కర్, వాణి తమ్మయగారి, మాలిని ఎల్. నరసింహన్‌లకు స్త్రీరత్న అవార్డులకు ఎంపికయ్యారు. టి సి ఈ ఐ ఎగ్జిక్యూటివ్ కమిటీ, ప్రెసిడెంట్ బలరామ్ బాబు, రవి బూర, జనరల్ సెక్రటరీ, రామ్ ముప్పన, జాయింట్ సెక్రటరీ, తౌఫిక్ మహమ్మద్, ట్రెజరర్, వర్టికల్ అసోసియేషన్ అధ్యక్షులు, స్త్రీ శక్తి కో-కన్వీనర్‌లు ప్రభా చౌదరి, వందన రాజా, దీప్తి జై: సంజూ, కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

# మోడీ సైన్యానికి పూర్తి స్వేచ్ఛ, తేదీ సమయం సైన్యమే నిర్ణయిస్తుంది మోదీ

ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 29

న్యూఢిల్లీ ఉగ్రవాదాన్ని అణిచివేసే విషయంలో సైనిక దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్టు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. ఆపరేషన్ నిర్వహణ, సమయం, తేదీ, టార్గెట్‌లను సైన్యమే నిర్ణయిస్తుందని, భారత దళాల సామర్థ్యంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని చెప్పారు. పహల్గాం దాడి అనంతర పరిణామాలు, భద్రత, సన్నద్ధతపై ప్రధానమంత్రి తన నివాసంలో మంగళవారం సాయంత్రం కీలక సమావేశం నిర్వహించారు. సుమారు గంటన్నర సేపు ఈ సమావేశం జరిగింది. భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబాల్, త్రివిధ దళాధిపతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఉగ్రవాదాన్ని అణిచివేయడానికి భారత్ కృతనిశ్చయంతో ఉందని మరోసారి స్పష్టం చేశారు. హహల్గాం ఉగ్రదాడికి దీటుగా జవాబిస్తామని అన్నారు. జాతీయ భద్రతాంశాలపై విధాన నిర్ణయాలు తీసుకునే కేబినెట్ భద్రతా వ్యవహారాల కమిటీ బుధవారంనాడు కీలక సమావేశం జరుపనుంది. దీనికి ప్రధానమంత్రి అధ్యక్షత వహించనున్నారు. ఈ కీలక సమావేశానికి ముందుగానే మోదీ నివాసంలో త్రివిధ దళాధిపతులు, అజిత్ దోవల్ తదితురులు మంగళవారం సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

ఎంహెచ్ఏ కార్యాలయంలో

కాగా, పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో తీసుకుంటున్న చర్యలు, భద్రతపై




సమీక్షించేందుకు హెూం మంత్రిత్వ శాఖ (ఎం హెచ్ ఏ) కార్యాలయంలో మంగళవారం సాయంత్రం అత్యున్నత స్థాయి భద్రతా సమావేశం నిర్వహించారు. దీనికి హెూం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షత వహించారు. సెంట్రల్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ (సీఏపీఎఫ్), బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్), సహస్ర సీమ బల్ (ఎస్ఎస్‌బీ), ఇండో-టిబిటెన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ), నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్‌జీ), అసోం రైఫిల్స్ డైరెక్టర్ జనరల్స్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఆర్టీసీ సమ్మె సైరన్ మే 7 నుంచి బస్సులు బంద్

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 29

తెలంగాణలో సమ్మె సైరన్ మోగింది. మే 7 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతున్నట్లు ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ ఈదురు వెంకన్న ప్రకటించారు. ఆర్టీసీ సమ్మె పై నారాయణగూడలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించిన కార్మిక సంఘాలు సమ్మె వాల్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ ఈదురు వెంకన్న మే డే స్ఫూర్తితో ఆర్టీసీ సమ్మెకు సిద్ధమైనం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యల నివారణకు చర్యలు చేపట్టాలి. మా న్యాయమైన డిమాండ్ ల పై స్పందించాలి. సమ్మెకు ముందు ఆర్టీసీ కార్మికులు మే5 న కార్మిక కవాతు చేపడుతున్నాం. ఆర్టిసి కళ్యాణ మండపం నుంచి బస్సు భవన్ వరకు సమ్మెకు మద్దతుగా ఆర్టీసీ యూనిఫారంలో కవాతు ఉంటుంది. మే 7 నుంచి ఆర్టీసీ కార్మికులు సమ్మె కు వెళ్ళబోతున్నం. కొన్ని ఆర్టీసీ కార్మికుల సంఘాలు జెఏసిలోకి వస్తామని, మళ్లీ యాజమాన్యాలకు మద్దతుగా మాతో కలవడం లేదు . యూనియన్ లకు అతీతంగా అందరు సమ్మెకు కలిసి రావాలి. సీఎం త్వరగా ఆర్టీసీ విలీనాన్ని చేపట్టాలి. ఆర్టీసీలో ప్రజాపాలన చేయాలని కోరుతున్నాం. ప్రైవేటీకరణకు మూలమైన ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ యాజమాన్యం కొని నడపాలి. 2021 వేతన సవరణ చేయాలి, పెండింగ్ బకాయిలు చెల్లించాలి. ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా ఆర్టిసి కార్మికులను ఉద్యోగులుగా గుర్తించి ప్రభుత్వంలో ఆర్టిసి విలీన ప్రక్రియ చేపట్టాలి. 16 వేల మంది రిటైర్ అయిన ఖాళీలను భర్తీ చేయాలి. సీఎం వెంటనే ఆర్టిసీలో నెలకొన్న సమస్యల పై తమ వైఖరి తెలపాలి అని డిమాండ్ చేశారు.




సమ్మె ఆగదు ఆర్టీసీ జెఏసి వైస్ చైర్మన్ థామస్ రెడ్డి

ఆర్టీసీ కార్మికుల సమస్యలపై మే 7 న సమ్మె కు వెళ్తున్నాం. ఇప్పటికే లేబర్ కమిషన్ కు సమ్మె పై లేటర్ ఇచ్చాం. ప్రభుత్వం జోక్యం చేసుకోకపోతే 7వ తేది నుంచి సమ్మె జరుగుతుంది. సీఎం ఆర్టీసీ పై మీ వైఖరి చెప్పండి, మా సమస్యలను పరిష్కరించండి. చిత్త శుద్ధి ఉంటే మిగతా అన్ని కార్మిక సంఘాలు కలిసి రావాలి . ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులు, ప్రై వెట్ బస్సులను నడపొద్దు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆర్టిసి ఉద్యోగులకిచ్చిన హామీల సమస్యల పరిష్కారం కోసం ముందుకు రావాలి. సంస్థలో పారిశ్రామిక అశాంతి కలగకుండా చూడాలని జేఏసీకోరుతోంది.

# ప్రధాని పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

నివాస్ న్యూస్ ప్రతినిధి

తుళ్లూరు : ప్రధాని మోడీ పర్యటన ఏర్పాట్లను రాష్ట్ర మున్సిపల్ శాఖ మ్కంరతి పి.నారాయణ మంగళవారం పరిశీలించారు. ఏర్పాట్లను బుధవారం నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాజధాని పనుల పున్ణ ప్రారంభానికి ప్రధాని మోడీ శుక్రవారం రానున్న నేపథ్యంలో ఏర్పాట్లు ముమ్మరమయ్యాయి. ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి.. సభా వేదిక, పార్కింగ్ ప్రాంతాలు, వేదిక వద్దకు చేరుకునే మార్గాలను గురించి అధికారులతో చర్చించారు. వర్షం వస్తే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, గందరగోళానికి తావులేకుండా చూడాలని సూచించారు. మే 2న సాయంత్రం 3.25 గంటలకు అమరావతికి ప్రధాని వస్తారని, పర్యటనకు సంబంధించి 90 శాతం పనులు పూర్తయ్యాయని చెప్పారు. రూ.43 వేల కోట్ల పనులను ప్రధాని ప్రారంభిస్తారన్నారు. రాజధాని పనులను మూడేళ్లలో పూర్తి చేస్తామని చెప్పారు. రైతులతో సిఎం చంద్రబాబు సోమవారం రెండు గంటలపాటు మాట్లాడారని, 29 గ్రామాల రైతులను ప్రధాని సభకు ఆహ్వానించారని చెప్పారు. అమరావతిపై పార్లమెంట్‌లో చట్టం చేయాలని రైతులు అడిగారని, చట్టబద్ధత అంశాన్ని



పరిశీలించాలని సిఎం అధికారులకు సూచించారని మంత్రి వెల్లడించారు.

# ముడుపులు ముడితేనే ఇందిరమ్మ ఇల్లు చోద్యం చూస్తున్న జిల్లా అధికారులు

## హైకోర్టు సుప్రీంకోర్టు న్యాయవాది పిట్ట శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 29

ఇందిరమ్మ ఇళ్లు మంజూరులో అవినీతి , అనర్హులకు ముడుపులు తీసుకుని ఇళ్ళు మంజూరు చేస్తున్న అధికారులు, చోద్యం చూస్తూ న్న జిల్లా అధికారులు పిట్టా శ్రీనివాసరెడ్డి సుప్రీంకోర్టు న్యాయవాది కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారములతో అధిక శాతం నిధులతో మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఎంపిడిఓ లు చేస్తున్న (ఫేక్ ) నకిలీ , దొంగ సర్వే చేసి ప్రతీ గృహం మంజూరు కు 50 వేలు చెల్లించాలని వసూలు చేసి అనర్హుల వద్ద ముడుపులు తీసుకుని ఇళ్ళు మంజూరు అయిన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి వసూలు చేసి న సొమ్ములో జిల్లా అధికారులు కు , జిల్లా పెద్దలకు వాటాలు ముడుపులు ముట్టచెప్పి కోట్లాది రూపాయలు చేతులు మారి ములుగు జిల్లాలో తెలంగాణ రాష్ట్రంలో పేద బీద ప్రజలకు జరిగిన అన్యాయం మీద న్యాయ విచారణ చేపట్టాలని బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకులు సుప్రీం కోర్టు న్యాయ వాది పిట్టా శ్రీనివాసరెడ్డి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి కి బండి సంజయ్ కి వినతి పత్రాలు పంపి నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన ప్రధాన మంత్రి, ముఖ్య మంత్రి ఆశయాలకు విరుద్ధంగా అర్హులైన వారికి గృహములు మంజూరు చేయకుండా అవినీతి పరులైన అధికారులు దొంగ నకిలీ సర్వే



చేసి ముడుపులు తీసుకుని హౌస్ సైట్ /గృహ నిర్మాణం స్థలం ఉన్నట్లు దొంగ నకిలీ పత్రాలు ఫోటోలు తీసి కొందరికి ఇళ్లు మంజూరు చేసి న విషయం రాష్ట్ర హైకోర్టు సుప్రీంకోర్టు లో పిటిషన్ దాఖలు చేసి సి.బి.ఐ ఈ.డి, విచారణ జరిపి బీద పేద ప్రజలు కొరకు కృషి చేస్తామని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. ములుగు జిల్లాలో నూగు రు వెంకటాపురం వాజేడు కన్నా యి గూడెం, మంగపేట , ఏటూరు నాగారం, తాడ్వాయి, గోవిందరావు పేట, ములుగు, రామప్ప వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ అధికారులు రాజకీయ నాయకులు మద్దతు తో కలిసి మెలిసి పనిచేసి దొంగ, నకిలీ, ఫేక్ సర్వే చేసి ముడుపులు తీసుకుని ఇళ్ళు మంజూరు చేసిన విషయం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం దృష్టికి హైకోర్టు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకు వెళ్లి న్యాయంచేయాలని కోరతామని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు.

# కర్ణాటకలో కట్టలు తెంచిన దేశభక్తి

## పాకిస్థాన్ జిందాబాద్ అన్న వ్యక్తిని చితకబాదడంతో అక్కడిక్కటే మృతి

కర్ణాటక/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 29

మంగళూరులో క్రికెట్ మ్యాచ్ సందర్భంగా పాకిస్థాన్ జిందాబాద్ నినాదాలు చేసిన వ్యక్తి మూకుమ్మడి దాడి చేసిన కొందరు వ్యక్తులు ప్రధాన నిందితుడితో పాటు 10 మందికి పైగా అరెస్ట్ పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్ అంటే ప్రజలు ఎలా మండిపడుతున్నారో చెప్పే ఘటన కర్ణాటకలోని మంగళూరులో చోటుచేసుకుంది. స్థానికంగా జరిగిన ఓ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా 'పాకిస్తాన్ జిందాబాద్' అంటూ నినాదాలు చేశాడన్న కారణంతో ఓ వ్యక్తిపై కొందరు మూకుమ్మడిగా దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ దారుణ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, ప్రధాన నిందితుడితో సహా పది మందికి పైగా అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారణ ముమ్మరం చేశారు. మంగళూరు శివార్లలోని కుడుపు గ్రామంలో భట్ర కల్లుర్తి ఆలయం సమీపంలో ఆదివారం మధ్యాహ్నం ఈ సంఘటన జరిగింది. అక్కడ జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్‌లో మృతుడికి, సచిన్ అనే మరో వ్యక్తికి మధ్య మొదట వాగ్వాదం చోటుచేసుకుంది. అది తీవ్ర ఘర్షణగా మారి, కొందరు గుంపుగా చేరి బాధితుడిపై కర్రలతో విచక్షణారహితంగా దాడి చేసి, కాళ్లతో తన్నారు. సాయంత్రం ఆలయ సమీపంలో బాధితుడి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటనను కర్ణాటక హెూం మంత్రి జి. పరమేశ్వర ధృవీకరించారు. క్రికెట్ మ్యాచ్‌లో 'పాకిస్తాన్ జిందాబాద్' అని అరిచినందుకు కొందరు దాడి




చేశారని, బాధితుడు తర్వాత మరణించాడని ప్రాథమిక సమాచారం ఉందన్నారు. 10-12 మందిని అరెస్టు చేశామని, దర్యాప్తు కొనసాగుతోందని ఆయన తెలిపారు. మంగళూరు పోలీస్ కమిషనర్ అనుపమ్ అగర్వాల్ మాట్లాడుతూ, పోస్టుమార్టంలో తీవ్ర గాయాల వల్లే మృతి చెందినట్లు నిర్ధారణ అయిందన్నారు. వెన్నుపై పదేపదే కొట్టడం వల్ల అంతర్గత రక్తస్రావం, షాక్‌తో మరణించినట్లు నివేదిక వెల్లడించిందని తెలిపారు. ప్రధాన నిందితుడైన సచిన్‌ను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. ఐదుగురి కంటే ఎక్కువ మంది నేరంలో పాల్గొనడంతో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) కింద కఠిన సెక్షన్లు నమోదు చేశామని, దీని కింద జీవిత ఖైదు లేదా మరణశిక్ష పడే అవకాశం ఉందని వివరించారు. స్థానికుడి ఫిర్యాదు మేరకు 19 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని, సీసీటీవీ ఫుటేజ్, మొబైల్ డేటా ఆధారంగా పరారీలో ఉన్న మిగిలిన నిందితుల కోసం గాలిస్తున్నామని పోలీసులు వెల్లడించారు.

# మిస్ వరల్డ్ బాధ్యతల నుంచి అవుట్ ఫీలవుతున్న స్మిత సబర్వాల్


హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 29

కష్టపడు ఫలితం ఆశించకు అని అర్థం వచ్చే భగవద్గీత సూక్తిని ట్విట్టర్లో పోస్ట్ చేసిన సీనియర్ ఐఏఎస్ అధికారి మీ స్మిత సబర్వాల్ నాలుగు నెలల తన టూరిజం శాఖలో ప్రోగ్రెస్ రిపోర్టును ట్విట్టర్లో పోస్ట్ చేశారు. నాలుగు అంటే నాలుగు నెలల్లోనే దాని గొప్ప పురోహిత సాధించాలని ఆమె చెప్పే ప్రయత్నం చేశారు, అయినా బదిలీ చేశారన్న అర్థంలో భగవద్గీత బోధ పోస్ట్ చేశారు. నిజానికి ఆమె అత్యంత ఇష్టమైన మిస్ వరల్డ్ పోటీలు టూరిజం శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి ఈ పోటీల నిర్వహణ కోసం ఆమె కష్టపడుతున్నారు స్వయంగా ఫ్యాషన్ పై ప్రత్యేకమైన. ఆసక్తి ఉన్న అధికారిని కావడంతో మోడల్స్ అందాల భామలతో కలిసి ఫోటోలు దిగి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు వారితో పోటీ పడుతున్నారని నేటిజెన్లు, ప్రశంసిస్తున్నారు అందాల పోటీల్ని అంతే అద్భుతంగా నిర్వహించి తెలంగాణ టూరిజనుని గొప్పగా. ప్రమోట్ చేసే ప్రణాళికను వేసుకున్నారు కానీ అసలు పోటీకి ప్రారంభం కావడానికి వారం రోజుల ముందే ఆమె బదిలీ అయ్యారు దీంతో. టూరిజం తో పని లేకుండా పోయింది. అందుకే ఆమె నిరాశ గురయ్యారు నిజానికి గత ప్రభుత్వ పెద్దలతో ఎంత సన్నిహితంగా ఉన్న కాంగ్రెస్ గెలిచిన తర్వాత



ప్రభుత్వ పెద్దలను కలిసేందుకు ఆసక్తి చూపించకపోయినా కొద్ది రోజుల తర్వాత ఆమెకు టూరిజం లాంటి ప్రాధాన్యత పోస్టింగ్ దక్కింది కానీ కంచ బౌలి ఏఐఫోటోలను షేర్ చేసుకుని ప్రభుత్వంతో తన సంబంధాలను పూర్తిగా చెడగొట్టుకున్నారు. ఇప్పుడు టూరిజం నుంచి బదిలీ అయ్యారు

## పుష్ప 2 సంఘ థియేటర్ తొక్కిసలాట ఘటన గాయపడిన శ్రీ తేజ హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్



హైదరాబాద్ న్యూస్ ఏప్రిల్ 29

గత ఏడాది డిసెంబర్ 4 రిలీజ్ సందర్భంగా సంధ్య థియేటర్ దగ్గర జరిగిన తొక్కేసలాట లో తీవ్రంగా గాయపడిన శ్రీ తేజ ఆసుపత్రి నుండి రిషబ్బిలిటేషన్ సెంటర్ కి తరలించినట్టు కుటుంబ సభ్యులు శ్రీ తేజ కళ్ళు తెరిచి చూస్తున్నాడని శ్రీ తేజ స్టెబిల్టీగా కండిషన్ఉన్నాడని తెలిపిన తండ్రి తొక్కి సలాటలో శ్రీ తేజ తల్లి రేవతి మృతి చెందగా ఈ ఘటనరెండు తెలుగు రాష్ట్రాల్లో కాకుండా సినీ రాజకీయ రంగాలలో సంచలం నం సృష్టించి0న విషయం తెలిసిందే

## బుధవారం రోజు తెలంగాణ పదోతరగతి పరీక్ష ఫలితాలు

### విడుదల చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 29

ఈ సారి రిజల్ట్ లో సబ్జెక్ట్ వారిగా మార్కులు, గ్రేడ్ పాయింట్లు గత నెల 24 నుంచి ఈ నెల 4 వరకు జరిగిన పదోతరగతి పరీక్షలు ఈఏడాది పరీక్షలకు హాజరైన 5లక్షల మంది విద్యార్థులు.

## అమరావతి రుణ ప్రారంభం ఆహ్వాన పత్రిక




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 29

## నూతన పెన్షన్ విధానాన్ని నిరసిద్దాం



నివాస్ న్యూస్ ప్రతినిధి

గిద్దలూరు రూరల్ : గిద్దలూరు స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో మంగళవారం నూతన పెన్షన్ విధానంపై విశ్రాంత ఉద్యోగులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జి రవీంద్రనాథరెడ్డి పాల్గొని మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానానికి వ్యతిరేకంగా రాష్ట్రస్థాయిలో నిరసన కార్యక్రమం చేపట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ ఇప్పటి నుంచి రిటైర్ అయిన ఉద్యోగులకు మాత్రమే పీఆర్సీ వర్తిస్తుందని గతంలో రిటైర్ అయిన ఉద్యోగులకు ఎలాంటి పిఆర్సి అమలు కాదని కేంద్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో సెంట్రల్ సివిల్ సర్వీసు 1972 రూల్స్ చట్ట సవరణ చేసి పార్లమెంటులో బిల్లు పాస్ చేసిందని, త్వరలో అదే చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అమలు జరిపే యోచనలో ఉందని తెలిపారు.

## ఎస్ఆర్ఎం వర్సిటీ విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ చేయాలి




నివాస్ న్యూస్ ప్రతినిధి

గుంటూరు : రాష్ట్ర రాజధాని అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో బీటెక్ రెండో సంవత్సరం విద్యార్థి సుభాష్ మృతిపై సమగ్ర విచారణ జరపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్ డిమాండ్ చేశారు. మంగళవారం బ్రాడీపేటలోని సంఘ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ విద్యార్థి మృతిపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. విద్యకు నిలయంగా ఉండాల్సిన యూనివర్సిటీల్లో వరుస ఆత్మహత్యలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. అనేక యూనివర్సిటీల్లో ఆత్మహత్యలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవట్లేదని విమర్శించారు. విద్యార్థి మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, వివిధ యూనివర్సిల్లో ఆత్మహత్యలపైనా ప్రత్యేక కమిటీ వేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆత్మహత్యలపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించాలన్నారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎస్.కె.సమీర్, నగర కార్యదర్శి ఎ.యశ్వంత్ పాల్గొన్నారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ విద్యార్థి మృతిపై సమగ్ర దర్యాప్తు జరపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజి, రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి ఒక ప్రకటనలో కోరారు. వర్సిటీ యాజమాన్యం వేధింపులే మృతికి కారణం అని విద్యార్థుల తల్లిదండ్రుల ఆరోపిస్తున్నారన్నారు. రాజధాని ప్రాంతంలోని విద్యా సంస్థల్లో వరుస మరణాలపై సమగ్ర విచారణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో విట్, అమృత యూనివర్సిటీలో ఇలాంటి ఘటనలు జరిగాయని, ప్రభుత్వం సరైన నివారణ చర్యలు తీసుకోలేదని, అందువల్లే మరణాలు పునరావృతం అవుతున్నాయని విమర్శించారు. లక్షల రూపాయాలు ఫీజులు కట్టి చదువుతున్న విద్యార్థుల పట్ల యాజమాన్యాలు తగిన బాధ్యత తీసుకోవట్లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థుల మరణాలపై ఒక కమిటీ ఏర్పాటు చేసి, సమగ్ర విచారణ జరపాలని, విద్యార్థులకు రక్షణ కల్పించాలని కోరారు.

## రేషన్, గ్యాస్ ఏజెన్సీల్లో జేసీ తనిఖీ



నివాస్ న్యూస్ ప్రతినిధి

మార్కాపురం : ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ మార్కాపురం పట్టణంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. వ్యవసాయ మార్కెట్ యార్డులోని పౌరసరఫరాల గోదామును పరిశీలించారు. అక్కడ స్టాకు పరిశీలించారు. రికార్డుల్లో నమోదుకు స్టాకు అనుకూలంగా ఉంది. రేషన్ షాపులకు సంబంధించి ఎప్పటిలోగా నిత్యావసరాలు పంపిణీ చేస్తున్నారని గోదాము డిటి రామకృష్ణను అడిగారు. 30వ తేదీతో గోదాము పరిధిలోని అన్ని రేషన్ షాపులకు పంపిణీ జరుగుతుందన్నారు. ఇప్పటికే 90 శాతం పంపిణీ జరిగిందని చెప్పారు. తరువాత పలు వంటగ్యాస్ గోదాములను పరిశీలించారు. అక్కడ నిర్వాహులతో మాట్లాడారు. వంటగ్యాస్ సిలెండర్లను పరిశీలించారు. గ్యాస్ ఎంత ఉందనేది తూకం చూశారు. అక్కడ రక్షణ చర్యలను గమనించారు. పెట్రోల్ బంకులను తనిఖీ చేశారు. వినియోగదారులను మోసగించేలా కొలతలో తేడా రాకూడదన్నారు. సినిమా హాళ్లను సందర్శించారు. అక్కడ ఎఉండాల్సిన వసతులపై కొన్ని సినిమా హాళ్ల యజమానులకు సలహాలు ఇచ్చారు. నిబంధనల ప్రకారం అందరూ నడుచుకోవాలన్నారు. ఆయన వెంట మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట్ త్రివినాగ్, మార్కాపురం తహశీల్దారు కె.చిరంజీవి, ఇతర అధికారులు ఉన్నారు. యర్రగొండపాలెం: పాలన వ్యవస్థను పటిష్టపరిచేందుకు జిల్లా యంత్రాంగం మరింత చురుగ్గా వ్యవహరిస్తోంది. అక్రమ రేషన్ బియ్యం నిల్వలపై వచ్చిన సమాచారాన్ని దృష్టిలో పెట్టుకుని జిల్లాలో కీలక తనిఖీలు ప్రారంభించారు. ఇందులో భాగంగా జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ మంగళవారం యర్రగొండపాలెం పట్టణంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సంచలనం రేపారు. మొదటగా శ్రీ లక్ష్మీ వాసవి రైస్ మిల్లును సందర్శించిన ఆయన మిల్లులో ఉన్న బియ్యం నిల్వలను జాగ్రత్తగా పరిశీలించారు. అక్కడ రేషన్ బియ్యం లేదు అని నిర్ధారించిన ఆయన మిల్లులో నిల్వ ఉన్న బియ్యం అన్నీ సరైన అనుమతులతో కొనుగోలు చేయబడినవని వెల్లడించారు. దీంతో మిల్లు యాజమాన్యంపై సంతృప్తి వ్యక్తం చేశారు. కానీ ఇదే సమయంలో ఒక కీలక హెచ్చరికను చేస్తూ రేషన్ బియ్యం పాలిష్ చేసి విక్రయిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మిల్లుకు సంబంధించి కొన్ని నిర్వహణా సూచనలూ ఇచ్చారు. తర్వాత ఆరో నెంబర్ రేషన్ షాపును పరిశీలించిన జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ అక్కడి రికార్డులు, నిల్వలను సమీక్షించి అన్ని సరైన విధంగా నిర్వహించబడుతున్నాయని వెల్లడించారు. ఈ తనిఖీల్లో ఎన్ఫోర్సుమెంట్ డీటీ రాధాకృష్ణ, ఇన్‌చార్జి డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖర్, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎనిమిది నెలల పెండింగ్ ఇన్సెంటివ్ ఇవ్వాలి

ఏలూరు అర్బన్ : తమకు రావాల్సిన ఎనిమిది నెలల పెండింగ్ ఇన్సెంటివ్‌లతోపాటు ఇతర సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు చేపట్టిన నిరవధిక సమ్మె రెండవ రోజు కొనసాగింది. మంగళవారం నూజివీడు, జంగారెడ్డిగూడెం డివిజన్లకు చెందిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు ఏలూరు కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం కొనసాగిస్తూ సమస్యలు పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు సొంగా సిద్దయ్య, జిల్లా కార్యదర్శి సురేంద్ర మాట్లాడుతూ 2018లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుగా విధుల్లో చేరిన తాము జిల్లా వ్యాప్తంగా 481 మంది పనిచేస్తున్నామని, తమకు రూ.25 వేల జీతంతో పాటు రూ.15 వేల పని ఆధారంగా ఇన్సెంటివ్‌లు ఇస్తున్నారని, అయితే గత ఎనిమిది నెలలుగా ఇన్సెంటివ్ నిలుపుదల చేశారని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులతో సమానంగా 23 శాతం వేతన సవరణ జరగాలని, పని ఆధారిత ప్రోత్సాహకాలను క్రమబద్ధీకరించాలని, నిలుపుదల చేసిన పిఎఫ్‌ను పునరుద్ధరించాలని, క్లినిక్ అద్దె బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. అలాగే నిర్దిష్టమైన జాబ్ చార్ట్ అందించాలని, ఎఫ్ఆర్ఎస్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారం కోసం గత 15వ తేదీ నుంచి వివిధ రకాలుగా నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి సమాధానం రాకపోవడంతో గత్యంతరం లేక నిరవధిక సమ్మె చేపట్టడం జరిగిందని తెలిపారు. కె.ప్రసన్న, కరుణ, రేష్మ, వెంకటకృష్ణ, రమేష్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## కరీంనగర్ కాంగ్రెస్‌లో కుట్ర రాజకీయాల కల్లోలం!

### నిజమైన ప్రజానాయకుడిని అణచివేయాలన్న ప్రయత్నం వెనుక రాజకీయ శక్తుల కుట్ర?





కరీంనగర్, ప్రతినిధి నివాస్ న్యూస్, ఏప్రిల్ 29:

జిల్లా కాంగ్రెస్ సంస్థాగత సమావేశం అట్టుడికిపోయింది. వేదికపైనే నేతల మధ్య తోపులాట చోటుచేసుకోవడం, సమావేశం అర్ధాంతరంగా నిలిపివేయడం వంటి పరిణామాలకు కారణమైనది కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్ చేసిన సూటి వ్యాఖ్యలు. కానీ ఈ పరిణామాల వెనుక నడుస్తున్నది కేవలం అనుకోని ఉద్రిక్తత కాదు... ఒక పక్కా రాజకీయ కుట్ర అని కార్యకర్తలు పేర్కొంటున్నారు.

నిజాయితీపై మూలుగుతున్న కుట్రలు..!

సమావేశంలో పురుమల్ల శ్రీనివాస్ గళమెత్తి, పార్టీకి అంకితమైన నిజమైన కార్యకర్తలను నిర్లక్ష్యం చేయడం, నామినేటెడ్ పదవుల్లో న్యాయం లేకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన ప్రతిపాదించిన అభ్యర్థులను గుర్తించకుండా హైదరాబాద్‌లో ఒక ప్రముఖ నేత అడ్డుపడ్డాడని ధ్వజమెత్తారు. ఇదే సమయంలో, కొన్ని రాజకీయ శక్తులు ఆయన మాటలను వికృతీకరించి వేదికపైనే ఘర్షణను ప్రేరేపించాయి.

"పురుమల్ల తప్పేనా?" కార్యకర్తల ప్రగాఢమైన ప్రశ్న

స్థానిక రాజకీయ విశ్లేషకుల మాటల్లో... పురుమల్ల శ్రీనివాస్‌పై జరుగుతున్న విమర్శలు స్వచ్ఛమైన రాజకీయ పోరాటాన్ని అణచివేయాలన్న కుట్రాశయమే. గతంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌పై మాట్లాడిన సందర్భంలోనూ ఇదే తరహా అబద్ధపు ఆరోపణలు ఎదుర్కొన్నప్పటికీ, పురుమల్ల నిజాయితీ గెలిచింది. ఇప్పుడు కూడా అదే చరిత్ర పునరావృతం అవుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ప్రజల నమ్మకానికి ప్రతీకగా పురుమల్ల శ్రీనివాస్

కరీంనగర్ రాజకీయాల్లో గంగుల కమలాకర్ లాంటి శక్తిమంత నేతకు ధీటుగా నిలబడి ప్రజల మద్దతును సంపాదించిన అరుదైన నాయకుడు పురుమల్ల శ్రీనివాస్. ప్రజల నాడిని తెలుసుకుని, కార్యకర్తల బాధలను ముడిపెడుతున్న నాయకుడిగా ఆయన కాంగ్రెస్ కార్యకర్తల్లో ప్రగాఢ విశ్వాసం పెంచారు.

కాంగ్రెస్ హైకమాండ్‌కు కార్యకర్తల స్పష్టమైన సందేశం

కార్యకర్తలు కాంగ్రెస్ అధిష్టానాన్ని ఉద్దేశిస్తూ స్పష్టంగా చెబుతున్నారు:

"నిజమైన కార్యకర్తల గొంతును వినండి. రాజకీయ కుట్రలను గుర్తించి, నిబద్ధత గల నాయకులకు పూర్తి మద్దతు ఇవ్వండి. కేవలం పదవుల కోసమే రాజకీయాలు చేసే వారిని కాదు, ప్రజల కోసం నిజంగా పోరాడే వారిని నిలబెట్టండి." కరీంనగర్ కాంగ్రెస్‌కు పురుమల్ల శ్రీనివాస్ లాంటి నాయకుడు అవసరం. నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసే నాయకుడిని రాజకీయ కుట్రలతో నలిపే ప్రయత్నం పార్టీ భవిష్యత్తుకు తీవ్ర ముప్పుగా మారుతుందని కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు.

## కష్టపడే తత్వాన్ని గుర్తించి సహకరించాం

### విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యేలు



నివాస్ న్యూస్ ప్రతినిధి

పల్నాడు జిల్లా : పల్నాడు జిల్లాలోని పిల్లలో కష్టపడే తత్వాన్ని గుర్తించామని, తద్వారా వారికి మంచి సహకారం అందించడంతో మంచి ఫలితాలు సాధించామని కలెక్టర్ పి.అరుణ్‌బాబు చెప్పారు. 2024-25 విద్యా సంవత్సరంలో 580 పైగా మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 92 మంది విద్యార్థుల అభినందన సభ విద్యాశాఖ ఆధ్వర్యంలో నరసరావుపేటలోని భువనచంద్ర టౌన్ హాలులో మంగళవారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతి ఉత్తీర్ణత శాతం 95 శాతం కాగా బొల్లాపల్లి, మాచవరం, వెల్దుర్తి మండలాలు వెనుకంజలో ఉన్నాయన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో ప్రారంభంలోనే స్టడీ మెటీరియల్ అందజేస్తామన్నారు. 18వ స్థానం నుండి 11వ స్థానానికి రావడం వెనుక అధ్యాపకుల కృషి ఎంతైనా ఉందన్నారు. భవిష్యత్తు అంతా ఆడపిల్లలదేనని చెప్పారు. ప్రభుత్వ చీఫ్‌విప్ జీవి ఆంజనేయులు మాట్లాడుతూ పల్నాడు జిల్లా విద్యార్థినికి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ రావడం అభిననీయమన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు ఆటలు, సామాజిక విలువలు తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన మొదటి 3 స్థానాల్లో నిలచిన వారికి శివశక్తి ఫౌండేషన్ తరపున నగదు బహుమతి అందజేశారు. ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులకు రూ.25 వేలు, తృతీయ స్థానం సాధించిన విద్యార్థికి రూ.15 చొప్పున అందించారు. గ్రూప్-1, సివిల్స్‌కు సమాయత్తం అవుతున్న పేద విద్యార్థులకు, జిల్లాలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలకు ప్రోత్సాహకాలు అందజేస్తామన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ విద్య ఎవరు దోచుకునే వస్తువు కాదన్నారు. 580 మార్కులు వచ్చిన విద్యార్థులకు తమ విద్యా సంస్థలో ఉచిత విద్యను అందిస్తామన్నారు. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. మొదటి స్థానం సాధించిన పావని చంద్రిక, ద్వితీయ స్థాన సాధించిన షేక్ సమీరాలకు చెరో రూ.లక్ష, తృతీయ స్థానం సాధించిన ప్రత్తిపాటి ఆమూల్యకు రూ.50 వేల నగదు అందజేశారు. త్వరలో 85 శాతం ఉత్తీర్ణత సాధించిన ప్రతి స్కూల్ అధ్యాపకులకు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. అనంతరం నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడఅరవిందబాబు మాట్లాడారు. డిఇఒ ఎల్.చంద్రకళ, ఎఇఒలు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

## డ్రోన్లలో రోల్ మోడల్ ఎన్‌జి రంగా వర్సిటీ

నివాస్ న్యూస్ ప్రతినిధి




గుంటూరు జిల్లా ప్రతినిధి : వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు రూపొందించిన డ్రోన్ల ద్వారా రైతులకు మేలు జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు అన్నారు. ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 60వ డైమండ్ జూబ్లి ఉత్సవాలు లాంలో మంగళవారం ప్రారంభమవగా హాజరైన మంత్రి వ్యవసాయ ప్రదర్శనను ప్రారంభించారు. వర్సిటీ సావనీర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఆచరణతో కూడిన విద్యను అందిచేది వ్యవసాయ విశ్వవిద్యాలయం మాత్రమేనని, పొలాల్లోనే వారికి బోధిస్తారని చెప్పారు. యాంత్రికరణ డ్రోన్స్‌లో వ్యవసాయ విశ్వవిద్యాలయం దేశానికి రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. రైతులకు తగిన సలహాలు, సూచనలు అందించడంతో శాస్త్రవేత్తలు మరింత కృషి చేయాలన్నారు. పెరుగుతున్న చీడ పీడల నివారణకు శాశ్వత పరిష్కారం కనుగొనే దిశగా పరిశోధనలు ఉండాలన్నారు. రాష్ట్రానికి అమరావతి ఒక జీవం లాంటిందని, అమరావతి పునర్ నిర్మాణ పనులు ప్రారంభం కోసం వచ్చే శుక్రవారం ప్రధాని మోడీ రాజధానికి వస్తున్నారని, ఈ సభకు ఐదు లక్షల మంది వస్తారని చెప్పారు. అమరావతిలో రైతులు ఇచ్చిన భూముల్లో నిర్మాణాలు జరుగుతున్నాయని, ఇందులో ప్రభుత్వ పెట్టుబడి కంటే రైతుల త్యాగం అధికమని అన్నారు. శంకుస్థాపనకు ప్రధాని మోడీ వస్తే రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. సభలో ఎమ్మెల్సీ అలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్యేలు ఏలూరు సాంబశివరావు, బి.రామాంజనేయులు, వివిధ వర్సిటీల వీసీలు పాల్గొన్నారు.

# క్రోసూరు లో లయబ్రహ్మ షేక్. ఖుదావన్ 24వ వర్థంతి సందర్భముగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు..





క్రోసూరు నివాస్ న్యూస్ ప్రతినిధి క్రోసూరు లోని లయబ్రహ్మ షేక్. ఖుదావన్ హార్మోనిస్టు 24 వ వర్ధంతి సందర్భంగా సోమవారం క్రోసూరు జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో స్వర్గీయ బోడిపాటి లక్ష్మయ్య కళావేదికపై గ్రామ పెద్దలు కాంద్రు కాశయ్య, డాక్టర్ మహమ్మద్ షరీఫ్. డాక్టర్ మధుసూదనరావు. చావా మల్లయ్య. చీరాల సాంబయ్య. మరి కొంతమంది పెద్దల సహకారంతో బబ్బెళ్లపాటి శ్రీ గోపాలకృష్ణ సాయి సారథ్యంలో ( ఆపాత మధురాలు) క్యాషియో షేక్ జానీ. ప్యాడ్స్ అత్తోట రమణ ఆర్కెస్ట్రాతో గాయని నందిగామ కోయిల శ్రీమతి షేక్ జాన్ బి పాత పాటలతో ప్రేక్షకుల మనసు దోచుకున్నారు. అనంతరం నిజామాబాద్ జిల్లాలో హోంగార్డుగా పని చేస్తున్న శ్రీమతి సీత కనక తప్పెట్ల మధ్య జానపద గీతాలతో ప్రేక్షకులను ఉ ద్రుతులు ఊగించడమే కాకుండా టూ వీలర్ పై వెళుతున్న వారికి హెల్మెట్ లేకపోతే జరిగే నష్టం గురించి పాట ద్వారా ప్రేక్షకులకు తెలియజేస్తూ పదవ తరగతి విద్యార్థులు సెల్ ఫోన్లు వాడటం ద్వారా జరిగే నష్టాన్ని గురించి పాట ద్వారా ప్రేక్షకులను రంజింప చేస్తూ ఉర్రూతలూగించినారు. అనంతరం భక్త చింతామణి ( పూర్తి నాటకం)లో శ్రీహరిగా డాక్టర్ నిబాను పూడి. సుబ్బరాజు( కళాతపస్వి )తన నటనతో ప్రేక్షకుల మనసు దోచుకున్నాడు. చింతామణిగా నాట్య మయూరి శ్రీమతి లక్ష్మీ శ్రీ తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. చిత్రగా శ్రీమతి శిల్ప నటనకు ప్రేక్షకులు ముద్దులైనారు. నర్తనశాల ( హరికథ ) శ్రీమతి వేదవతి భాగవతరిణి. తన గానంతో ప్రేక్షకులను ఉద్రుతులు ఊగించగా ప్రేక్షకులు ఆమె నటనకు ప్రేక్షకులు ముగ్ధ లైపోయినారు. సాయంత్రం 6 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు పలు సంస్కృతిక కార్యక్రమములు తిలకించి నాటకాలను ప్రజలు , అభిమానులు జయప్రదం చేశారు. బబెళ్ళపాటి శ్రీ గోపాలకృష్ణ సాయి కళాకారులకు, గాయనీలకు , ప్రేక్షకులకు ధన్యవాదములు తెలియజేశారు.

# ప్రజలందరి పై ప్రభు చల్లని దీవెనలు ఉండాలి - మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు..





వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ముఖ్య నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

క్రోసూరు నివాస్ న్యూస్ ప్రతినిధి అచ్చంపేట మండలం తాడువాయి గ్రామంలో నూతనంగా నిర్మించిన తిరుకుటుంబ దేవాలయ ప్రతిష్టమహోత్సవ కార్యక్రమం లో పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు పాల్గొన్నారు . ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ శంకరరావు ఆ ప్రభువు చల్లని దీవెనలతో నియోజకవర్గం ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. దేవాలయం నిర్మాణం లో నా వంతు సహాయం అందించడం నాకు ఎంతో సంతోషంగా ఉందని మాజీ శాసనసభ్యులు తెలిపారు. అధికారం లో ఉన్నా లేకున్నా నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటు అందరికి అండగా ఉంటానని తెలియజేశారు. అనంతరం గుంటూరు పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ మహా ఘన చిన్నబత్తిని భాగ్యయ్య మాజీ శాసనసభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మరియదళ సభ్యులు, గుడి పెద్దలు, విశ్వాసులు,

# క్రీడల అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే వేగుళ్ల




మండపేట నివాస్ న్యూస్ ప్రతినిధి మండపేట నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. ఇటీవల మండపేట నియోజకవర్గంలో ఇండోర్, ఔట్ డోర్ స్టేడియం ఏర్పాట్లకు ఎమ్మెల్యే వేగుళ్ళ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న క్రమంలో మండపేట స్పోర్ట్స్ కౌన్సిల్ సభ్యులు ఆయన్ను మంగళవారం కలసి దుశ్శాలువాతో సత్కరించారు. స్పోర్ట్స్ కౌన్సిల్ లో అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులతో పాటు వ్యాయామ ఉ పాధ్యాయులు, పలు స్కూళ్ల ప్రధానోపాధ్యాయులు ఉన్న నేపథ్యంలో వారంతా ఎమ్మెల్యే వేగుళ్లకు ఇక్కడ ఏఏ కోర్టు లు అవసరమో వివరించారు. అన్నింటి ఏర్పాటు కు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ నిధులు వెచ్చించి క్రీడా ప్రాంగణాలను సమగ్రంగా అభివృద్ధి చేయనున్నట్లు వేగుళ్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కౌన్సిల్ సభ్యులు గొడ్తి రాంబాబు, సంకా రంగ, ఆర్.నాగ కుమార్, నాగేశ్వరరావు, చేకూరి కృపారావు, తదితరులు పాల్గొన్నారు.

# గుడ్లవల్లేరు ఫార్మసీ కళాశాల విద్యార్థుల ప్రాంగణ నియామకాలు



గుడ్లవల్లేరు (కృష్ణా) నివాస్ న్యూస్ ప్రతినిధి స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల వద్ద ఒమేగా హెల్త్ కేర్, చెన్నై వారు బీఫార్మసీ నాలుగో సంవత్సరపు విద్యార్థులకు ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. ఈ నియామకాలను రెండు దశలలో నిర్వహించగా మొత్తం 47 మంది విద్యార్థులు పాల్గన్నారు. మొదటి దశలో నిర్వహించిన రాత పరీక్షలో 35 మంది విద్యార్థులు అర్హత పొందగా రెండవ దశలో నిర్వహించిన టెక్నికల్ అండ్ పర్సనల్ ఇంటర్వ్యూలో ఎనిమిదిమంది ఉత్తమ ప్రదర్శన కనబరిచి ఉద్యోగం సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ లక్ష్మణ్ రావు మంగళవారం పేర్కొన్నారు. ఈ 8 మంది విద్యార్థులు ట్రైనీ మెడికల్ కోడరుగా బెంగళూరులో చేరనున్నారు. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు డాక్టర్ ఎస్ కే అమీనాభి, డాక్టర్ పి రవిష, డాక్టర్ టి ప్రశాంతి, డాక్టర్ టి బాలకఅష్ణ, బి సత్య శ్రీ, టి శ్రావణి, వి ఎల్ వినోద్ కుమార్, డాక్టర్ ఏ సాయిదాత్రి, కే పరిమళ, డాక్టర్ వి రజని తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ప్రతినిధి ఎస్కే నాగుల్ మీరావలికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఎద అందాలతో రామ్ చరణ్ హీరోయిన్ రచ్చ




బాలీవుడ్ నటి ఈషా గుప్తా గ్లామర్ సెన్సేషన్ గా మారిన విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో హాట్ అండ్ బోల్డ్ అందాలను వడ్డిస్తూ క్రేజ్ సంపాదించుకుంది. నటిగానే కాకుండా స్పెషల్ సాంగ్స్ కూ కేరాఫ్ అడ్రస్ గా మారింది ఈ ముద్దుగుమ్మ రామ్ చరణ్ తేజ్ నటించిన వినయ విధేయ రామ చిత్రంలో స్పెషల్ అపియరెన్స్ తో ఈ భామ తెలుగు ఆడియెన్స్ ను అలరించింది. ఈ స్పెషల్ సాంగ్ లో ఈషా అందాల బోరతకు కుర్రకారు ఫిదా అయ్యారు. నిజం చెప్పాలంటే ఈ హార్ట్ పాప గ్లామర్ షో చూస్తే తట్టుకోవడం కష్టమే. అందాలను విందు చేయడంలో ఈషా స్టైలే వేరు. న్యూడ్ గా కనపడటం ఈషాకు కొత్తేమీ కాదు. టూ పీస్..బికినీ.. అర్ధనగ్న- నగ్న పోజులు అంటూ ఎప్పటికప్పుడూ హాట్ టాపిక్ గా మారుతోంది. అయితే తాజాగా ఈ భామ తన కొత్త గ్లామర్ పిక్స్ ను అభిమానులతో పంచుకుంది. బ్లాక్ అండ్ వైట్ కలర్ ఫొటోస్ ను షేర్ చేసింది. ఇందులో ఈషా బ్లాక్ డ్రెస్ లో కనువిందు చేసింది. క్లీవేజ్ షో ట్రీట్ ఇచ్చింది. ఉప్పొంగే ఎద అందాలను చూపిస్తూ యూత్ కు ఈ చలికాలంలో వేడి పుట్టించింది. వారి హృదయాలను పిండేసింది. ఇక ఈ ఫొటోస్ కు స్టార్ డస్ట్ నైట్స్ అంటూ క్యాప్షన్ జొడించింది. ఇంకా ఆ నడుము సొగసు చూపిస్తున్న విధానం మైండ్ బ్లోయింగ్. అలా తన క్లీవేజ్ అందాలతో కుర్రకారుని మరోసారి కట్టిపడేసింది. ఇక ఇది చూసిన నెటిజన్స్ ఆగుతారా... ఆమె కామెంట్ బాక్స్ లో ఫైర్ గుర్తులతో నింపేశారు. కొంత మంది హార్ట్ ల వర్షం కురిపించారు. ఇక మరికొంత మంది సూపర్ గా సెక్సీగా ఉన్నారు అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఇక ఈ ముద్దుగుమ్మ కెరియర్ విషయానికొస్తే.. మోడల్ గా స్టార్ట్ చేసి ప్రస్తుతం బాలీవుడ్ హీరోయిన్ గా కెరీర్లో రాణించడానికి ప్రయత్నాలు చేస్తుంది. అయితే ప్రస్తుతం సరైన సినిమాలు లేక ఒకటి రెండు చిత్రాల్లో నటిస్తోందిగానీ.. గతంలో వరుస హిందీ చిత్రాల్లో నటించి కుర్రకారును తనవైపు తిప్పుకుంది. సినిమాలే కాకుండా ఈషా టీవీషోల్లోనూ పాల్గొంటుంది. అలాగే వెబ్ సిరీస్ లలోనూ నటిస్తోంది. 2020 రిజెక్ట్ ఎక్స్ వెబ్ సీరిస్ లోకి అడుగుపెట్టింది.

# వారం గ్యాప్‌లో ఆమె జాతకం తేలిపోనుంది!



టాలీవుడ్‌లో సుధీర్ బాబుతో కలిసి 'ఎస్ఎంఎస్' సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రెజీనా కాసాండ్రా. టాలీవుడ్‌లో సుధీర్ బాబుతో కలిసి 'ఎస్ఎంఎస్' సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రెజీనా కాసాండ్రా. తక్కువ సమయంలోనే తెలుగు, తమిళ్, కన్నడంలో ఎక్కువ సినిమాలు చేసిన ముద్దుగుమ్మగా నిలిచింది. రెజీనా టాలీవుడ్‌లో ఒకానొక సమయంలో యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా నిలిచింది. పలువురు టాలీవుడ్ యంగ్ స్టార్ హీరోలతో సినిమాల్లో నటించింది. కానీ స్టార్ హీరోలతో కలిసి నటించే అవకాశం ఈ అమ్మడికి దక్కలేదు. దాంతో స్టార్ హీరోయిన్ ఇమేజ్ సొంతం చేసుకోకుండానే టాలీవుడ్‌లో మీడియం రేంజ్ హీరోయిన్‌గా నిలిచింది. స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశాలు దక్కకున్నా వచ్చిన ఆఫర్లను సద్వినియోగం చేసుకుంటూ కెరీర్‌లో ముందుకు సాగుతుంది. 100కోట్ల డిజాస్టర్ తరువాత మరో లక్కీ ఛాన్స్? ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపు 20 ఏళ్లు అవుతుంది. రెజీనా రెండు మూడు హిందీ సినిమాలు చేసినప్పటికీ పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. సౌత్ సినిమాల్లో ఇప్పటికే ఒక స్థాయిలో గుర్తింపు ఉన్న ఈ అమ్మడు బాలీవుడ్‌లో మరోసారి గుర్తింపు కోసం ప్రయత్నాలు చేస్తుంది. రెజీనా త్వరలో రెండు హిందీ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలీవుడ్ సీనియర్ స్టార్ నటుడు సన్నీ డియోల్ నటించిన 'జాట్' సినిమా విడుదలకు సిద్ధం అయింది. ఆ సినిమాలో రెజీనా కీలక పాత్రలో కనిపించబోతుంది. ఏప్రిల్ 24న జాట్ సినిమా బాలీవుడ్ ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో రెజీనా ఆసక్తిగా ఎదురు చూస్తోంది. పాసయినట్లేనా.. జాట్ సినిమాతో పాటు రెజీనా హిందీలో మరో పెద్ద హీరోతో కలిసి నటించింది. సూపర్ హిట్ అయిన కేసరి సినిమా ఫ్రాంచైజీలో రాబోతున్న అక్షయ్ కుమార్ 'కేసరి చాప్టర్ 2' సినిమాలో రెజీనా నటించిందనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు చిత్ర యూనిట్ సభ్యులు ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటించలేదు. కానీ రెజీనా పాత్రను సస్పెన్స్‌గా ఉంచుతున్నారని తెలుస్తోంది. స్వతంత్ర్య ఉద్యమ సమయంలో జరిగిన జలియన్ వాలాబాగ్ ఊచకోత బాధితుల కోసం పోరాడిన న్యాయవాది, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సి శంకరన్ నాయర్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమాను రూపొందించారు. సి శంకరన్ నాయర్ భార్య పాత్రలో రెజీనా కనిపించబోతుంది అనే వార్తలు వచ్చాయి. కేసరి 2 సినిమాను ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు జరిగాయి.

# 100కోట్ల డిజాస్టర్ తరువాత మరో లక్కీ ఛాన్స్?



సౌత్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్‌కు బాలీవుడ్ ఎంట్రీ పెద్ద నిరాశను మిగిల్చింది. సౌత్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్‌కు బాలీవుడ్ ఎంట్రీ పెద్ద నిరాశను మిగిల్చింది. అట్లీ దర్శకత్వం వహించిన తమిళ బ్లాక్‌బస్టర్ 'తెరి' ఆధారంగా తెరకెక్కించిన హిందీ చిత్రం బేబీ జాన్. అయితే ఈ సినిమా ద్వారా ఆమె హిందీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. ఇందులో ఆమెకు వన్ ఆఫ్ ది లీడ్ పాత్రే అయినా, సినిమా ఫెయిల్యూర్‌తో పాటు ఆమె నటన కూడా విమర్శలు ఎదుర్కొంది. వరుణ్ ధవన్, జాకీ ష్రాఫ్ లాంటి స్టార్‌లతో కూడిన భారీ బడ్జెట్ మూవీ అయినా, కేవలం రూ.39.28 కోట్లే వసూలు చేయడం అందరికి షాక్ ఇచ్చింది. ఇక దాదాపు రూ.160 కోట్ల బడ్జెట్ ఉన్న ఈ చిత్రానికి భయంకరమైన లాస్ కలిగించింది. ముఖ్యంగా కీర్తి సురేష్ పోషించిన డాక్టర్ మీర వర్మ పాత్ర ప్రేక్షకులలో ఎమోషనల్ కనెక్షన్ రాకపోవడం గమనార్హం. ఆమె నటనపై కూడా విమర్శలు వచ్చాయి. మహానటితో మెప్పించిన ఆమె ఈ సినిమాలో మెరుగ్గా కనిపించలేదన్న అభిప్రాయం స్పష్టంగా వ్యక్తమైంది.

## నివాస్ న్యూస్ సినిమా

# తమిళ్ పీరియాడిక్ డ్రామాలో మృణాల్ కు క్రేజీ ఆఫర్!



దుల్కర్ సల్మాన్ తో హను రాఘవపూడి తెరకెక్కించిన ఎపిక్ లవ్ స్టోరీ 'సీతారామం'. 'యుద్ధం తో రాసిన ప్రేమకథ' అనే క్యాప్షన్ తో విడుదలైన ఈ మూవీ సంచలన విజయాన్ని సొంతం చేసుకోవడమే కాకుండా విమర్శకుల ప్రశంసల్ని సైతం సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లని రాబట్టింది. ఈ మూవీతో టాలీవుడ్ కు పరిచయమైన బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ సీత పాత్రలో ఒదిగిపోయి నటించిన తీరు ప్రతీ ఒక్కరి హృదయాన్ని స్పృశించింది. దీంతో టాలీవుడ్ ప్రేక్షకుల హృదయాల్లో మృణాల్ సీతగా మారిపోయింది. ఈ మూవీ తరువాత భారీ క్రేజ్ ని దక్కించుకున్న మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా కొత్త దర్శకుడు తెరకెక్కిస్తున్న మూవీలో నటిస్తోంది. సెలెక్టీవ్ గా సినిమాలు చేస్తూ తన ప్రత్యేకతని చాటుకుంటున్న ఈ మరాఠీ సోయగం తాజాగా తమిళంలో తెరకెక్కుతున్న క్రేజీ పాన్ ఇండియా మూవీలో నటించే అవకాశాన్ని దక్కించుకున్నట్టుగా తెలుస్తోంది. టీవీ సీరియల్స్ తో నటిగా కెరీర్ ప్రారంభించిన మృణాల్ హీరోయిన్ గా భిన్నమైన పాత్రల్లో మాత్రమే నటించాలని కోరుకుంటోందట. అందులో భాగంగానే విభిన్నమైన పాత్రలకు కథలకు మాత్రమే గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్టుగా తెలుస్తోంది. ఇందులో భాగంగానే తమిళ హీరో సూర్యతో 'సిరుతై' శివ కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ తో పీరియాడిక్ నేపథ్యంలో తెరకెక్కిస్తున్న మూవీకి మృణాల్ ఠాకూర్ తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. స్టూడియో గ్రీన్ యువీ క్రియేషన్స్ బ్యానర్ పై కె.ఇ. జ్ఞానవేల్ రాజా ఈ మూవీని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో వున్న ఈ మూవీలో హీరోయిన్ గా బాలీవుడ్ బ్యూటీ దిషా పటాని నటిస్తోంది. అయితే మరో కీలక పాత్రలో మృణాల్ ఠాకూర్ ని ఎంపిక చేసుకున్నారట. ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ లకు సంబంధించిన కీలక ఘట్టాల్లో మృణాల్ కీలకంగా కనిపించనుందని తెలుస్తోంది. రీసెంట్ గా దర్శకుడు శివ చెప్పిన స్టోరీ నచ్చడంతో మృణాల్ ఈ ప్రాజెక్ట్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. ఫిబ్రవరి నుంచి ప్రారంభం కానున్న కొత్త షెడ్యూల్ లో మృణాల్ సెట్ లోకి ఎంటర్ కానున్నట్టుగా తెలిసింది. దేవి శ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ మూవీకి వెట్రి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. హీరో సూర్య ఈ మూవీలో విభిన్నమైన గెటప్ లలో కనిపించి అబ్బుర పరచనున్నాడని తెలిసింది.